(హారర్ నాటిక)



అల్లం శేషగిరి రావు

**పాత్రలు:**

**అచ్యుతరామయ్య:**
**అప్పల కొండ:**
**రఘు:**
**వరహాలు:**
**వ్యక్తి:**

(బాగా చీకటి పడింది. ఆకాశం మీద నల్లటి మేఘాలు కూడుకుంటున్నాయి. గాలివానని సూచించే వాతావరణం. హోరు గాలి, ఉరుములు. ఆ ఇల్లు ఊరవతల ఉండటంవల్ల ఏ విధమైన ఇతర శబ్దాలు వినబడవు. ఆ ఇంటి వెనకాల నీటి గుంటలలో కప్పల బెకబెకలు, కీచురాళ్ళ శబ్దం. ఆ ఇల్లు పాతకాలపుది. ఇంచుమించు చిన్న సైజు కోట లాగుంటుంది. మరమ్మతులు లేక శిథిలావస్థలో ఉ ందేమో మాడ్డానికి దయ్యాల కొంపలా అగుపిస్తుంది. దాంట్లో అచ్యుతరామయ్యున్నాడు. ఇప్పుడు అచ్యుతరామయ్య బితుకు బితుకుగా ఉన్నాడు. నాటిక అవుతున్నంత సేపూ బయట హోరుగాలి, ఉరుములు, పిడుగులు, వినిపిస్తూనే ఉంటాయి. జరుగుతున్న సన్నివేశాన్ని బట్టి ప్రత్యేకించి అచ్యుతరామయ్య మానసికాందోళనకి అనుగుణంగా బయట వాతావరణంలో గల శబ్దాలు హెచ్చుతూ తగ్గుతూ ఉంటాయి. ఆ ఇంట్లో గోడగడియారం ఒకటుంది. టక్, టక్ మని అది చేసే శబ్దం సంభాషణలు లేనప్పుడు శ్రోతలకు స్పష్టంగా వినిపిస్తుంటుంది.)

అచ్యు: శ్రీ ఆంజనేయం, ప్రసన్నాంజనేయం, ప్రభాదివ్య కాయ... అబ్బబ్బ పాడుచలి నరాల్ని కొరికేస్తోంది. ఇదిగో-నరసమ్మా - నరసమ్మా - ఒసేయ్! నరసూ... ఎక్కడ చచ్చిందో పాడుముండ- అవసరం వచ్చినప్పుడు ఒక్కళ్లూ...అన్నట్టు జ్వరం వచ్చి తగలడి పోతుందని సాయంకాలమే వెళ్ళేసింది కదూ. వెధవముండ. నా ఖర్మగొడ్డీ దీనికి నెలకి 28 రోజులు మలేరియా జ్వరం (చలికి వణుకుతూ) హుహ్హాహు! అబ్బా! శ్రీ ఆంజనేయా. వాయునందనా. కుంపటి తెచ్చుకుందా మంటే ఆమడ దూరాన్నేడుస్తోంది. ఆవంటిల్లు. ఖర్మ... ఒరేయ్ అప్పిగా... అప్పలకొండా... ఒరేయ్ అప్పలకొండా - నామతి మండినట్టే ఉంది. బగ్గీలో స్టేషనుకు పంపించాను కదూ. ఆరైలు సరిగ్గా టైముకు వచ్చి ఛస్తుందో లేదో. వాడొచ్చే దాకా బితుకుబితుకుమని నేనిక్కడ ఒంటరిగా చావాలి. వాడితో స్టేషనుకైనా పోయింటే బాగుండును. ఒంటరిగా ఉన్నానని ఎవడు పీక నొక్కేసినా దిక్కుండదు. శ్! ఏమిటీ ఇలాంటి అపశబ్దాలు వస్తున్నాయి. నా నోటి మంచి... పాపం శమించుగాక. అంతా శ్రీ ఆంజనేయుడి దయ... అబ్బబ్బ ఈ పాడు కిటికీ ఒకటి గెడలు ఊడిపోయి భళ్ళున తెర్చు కుంటోంది ఇది మూడోసారి ...శ్! ఏం చలిరాబాబూ (కిటికీ ముయ్యడానికి వెళ్తాడు. దూరంగా గుర్రపు డెక్కల చప్పుడు) బగ్గీలా ఉంది. అదిగో లాంతరు. మన బగ్గీయే. మలుపు తిరుగుతోంది. రైలు Before timeకి వచ్చి నట్టుంది.

(బతికించావు భగవంతుడా (రామరామ గుర్రపు డెక్కల చప్పుడు దగ్గరవుతుంది. బగ్గీ ఆగిన చప్పుడు ఇద్దరు మనుష్యులు మెట్లెక్కి వస్తున్న చప్పుడు. వీధి తలుపు అప్పల కొండ తడు తున్నాడు)

అప్పల: బాబుగారూ! బాబుగారూ......... బాబుగారూ... బాబుగారు వచ్చేశారండి. చుట్టాలొచ్చేశారు. తలుపు తియ్యండి బాబు చలివణి కించేస్తోంది.

అచ్యు: ఇదుగో వస్తున్నా. అప్పిగా. ఒరేయ్ అప్పిగా నువ్వు అప్పలకొండవేనా?

అప్పల: అప్పల కొండనే బాబూ.

అచ్యు: కొత్తపిల్లి అప్పల కొండవేనా?


అప్పల: అవును బాబూ కొత్తపిల్లి అప్పల కొండనే. మా నాయన పేరు కొత్తపిల్లి చినపైడితల్లి.

అచ్యు: నీతో వచ్చినవారు రఘునాథరావుగారేనా! ఏమండి రఘునాధరావు గారూ

రఘు: అవునండీ నేనే! రఘుని? మీరు రమ్మనిమని వ్రాసిన రఘూని.

అచ్యు: సంతోషం. తమది ఏవూరు? ఏవూరునుంచి వచ్చారు?

రఘు: రాజమండ్రి నుంచి.






అచ్యు: రైట్. రైట్. ఇంకొక్క ప్రశ్న మాత్రమే. మీకేదైనా కలం పేరుందా?

రఘు: విలాపిని

అచ్యు: కరెక్టు (తలుపుతీసి) దయచెయ్యండి బాబూ, క్షమించాలి. నేను ఒంటరిగా ఉండటం వల్ల. ఈ ప్రాంతంలో దొంగల భయం ఎక్కువగా ఉండడం వల్ల ఒకటికి పదిసార్లు ప్రశ్నలు వేసి రూఢిగా ఎవరో తెలుసుకుని గాని తలుపు తియ్యడం అలవాటయిపోయింది. మీరు అన్యధా భావించ కూడదు. ఏంరా అప్పల కొండా?

అప్పు: నిజమండయ్యగారూ. ఇంకానయం. ఈ రోజు అప్పుడే తలుపు తీసేశారు. లేక పోతే ఇన్ని ప్రశ్నలూ వేసి, "సరేలేరా రేపు ఉదయం మాట్లాడు కుందాం గాని ఇప్పటికి బైట అరుగు మీద పడుకో" అని

# Join at Once

## Efficient Postal Tuition

1. M.B.A., M.B.M., A.M.I.B.A., A.M.I.B.M., D.B A., D.B.M., M.A., M.Com., L.L.B., B.G.L., B.Ed., (For Degree Holders)
2. D.COM., I.COM., B.COM., B.COM (HONS)., M.COM., (All one sitting) (For SSLC/PUC/HSC/INTER Candidates Passed Or Failed Are Allowed)
3. OSMANIA B.A.,/B.COM.,/ M.A.,/M.Com., (One Sitting) For PUC/Inter/Hr. Sec/ Graduate Candidates)
4. B.A., B.COM., M.A., (M.U.) (No Previous Qualification Required)
5. A.M.I.E., A.M.I. MECH.E. EQUIVALENT TO B.E., (For SSLC/PUC/HSC/ INTER Candidates)
6. ALLOPATHY/AYURVEDIC
7. TELEPHONE/TELEGRAPHIC
8. S.S.L.C. 9. H.S.C.

**GOLDEN OPPORTUNITY ! BEST RESULT !!**

Popular & Efficient Educational Institute In the World!

*For Particulars Send Rs 3/- by M O.*

**SRI MURUGAN TUTORIALS**

(Estd: 21-3-1952 GOVT. REGD. No. 3072)

**H.O. : Rishivandiyam - 606 205 (T.N.)**

R.O.: 416-A. Mount Road, Madras-35.

B.O.: 41. Arcot Road, Madras-24.


తలుపు తీసేవారు కాదు. రాత్రంతా చలిలో అరుగు మీద దొర్లుతూ చచ్చేవాణ్ణి.

అచ్యు: నోర్మూయ్యరా పీనుగా. మరీ ఇదిగా మాట్లాడుతావు. అలాగే నిలబడిపోయారేం. లోపలికి రండి బాబూ, ప్రయాణం సుఖంగా జరిగిందా? కూర్చోండి, ఒరేయ్ అప్పిగా బాబుగారి పెట్టె, బెడ్డింగ్ తీసుకురా ఇంకా బగ్గీలోనే ఉంచారా. వేగిరంగాతే.

అప్పి: బాబుగారు పెట్టె, బెడ్డింగు తెచ్చుకోలేదు బాబూ, ఉన్నపళంగానే వచ్చేసినట్టున్నారు.

అచ్యు: ఫరవాలేదు బాబూ. నాయింట్లో అన్ని సౌకర్యాలూ ఉన్నాయి. మీరు దేని కోసం తడుముకోనక్కరలేదు. ఆ కోటు ఇలా ఇయ్యి బాబూ, నేను స్టాండుకి తగిలిస్తాను. ఫరవాలేదు బాబూ. విప్పెయ్యండి అది ఇలా ఇయ్యండి. అబ్బా! ఎంత బరువుందండీ. చలిగా ఉందేమిటి ఫరవాలేదు. లోపలి కమీజు దళసరిగానే ఉంది. అయినా కుర్రాళ్ళు మీకు చలేమిటి. ఒరేయ్ అప్పిగా నువ్వివాల్టికి ఇంటికిపో. తెల్లవారగానే వచ్చెయ్. మధ్యాహ్నం తగలబడగలవు. మీరు మరీ మొగమాటస్తుల్లా ఉన్నారు. ఇలా కూర్చోండి. అప్పిగా ఇక నువ్వు వెళ్ళు.

రఘు: Stop. అచ్యుతరామయ్యగారూ, నా కోటు ఇలా ఇవ్వండి. ఇవ్వమంటుంటేనూ (కోటు తీసుకున్నాడు) good night. అప్పలకొండా నన్ను స్టేషనుకి దిగబెట్టెయి.

అచ్యు: (ఆశ్చర్యపోతూ) ఎందుకూ?

రఘు: తిరుగు ప్రయాణానికి.

అచ్యు: క్షమించాలి మీరు నన్ను అపార్థం చేసుకున్నట్టుంది. ఇందాకనే చెప్పానుగా మీరు......

రఘు: 'మీరేమిటండీ 'మీరు' మీ వయస్సెంత? ఆహా! మీ వయస్సు ఎంతంటారు? Minimum Sixty Years. మరి నావయస్సెంత? Afterall 30 Years. తల్లి చాటు గుంటడ్ని. మీరు బహుభాషా ప్రవీణులు. సాహితీ వేత్తలు మరి నేనో బేవార్సు రచయితని, మరి మీరు నన్ను 'మీరు' 'మీరూ' అని సంబోధిస్తారా? No gross Insult. ముద్దుగా 'ఒరేయ్' అని పిలవండి. మరీ అంత మోహమాటస్తులైతే కనీసం 'నువ్వు' అని ఏక వచన ప్రయోగం చెయ్యండి. అంతేగాని మీరు మీరు ఏమిటండీ?

అచ్యు: అది కాదూ...

రఘు: ష్! No more discussion please. మళ్ళీ మీరు మీరు మీరంటే, వచ్చినదారినే left right కొట్టేస్తాను. ఆ! అప్పలకొండా! ఇహనువ్వు బాబు గారి దగ్గర సెలవు తీసుకొని చెక్కెయ్యెచ్చు. (అప్పల కొండ వెళ్ళి పోయాడు).

అచ్యు: (మురిసి పోతూ) భలే చాకులాంటి కుర్రాడి వయ్యా!

రఘు: చాకా? Knife Dam ఏమిటి గురువుగారూ చాలా నవా తనమైన అలంకారం. సోఫిస్టికేటెడ్‌గా 'విస్కీ' లాంటి కుర్రవాడు Secret agent No. నూటపదకొండు 'థండర్ బోల్ట్' లాంటి పేర్లు పెట్టకుండాను.

అచ్యు: నిన్ను చూస్తుంటే ఎంతో ముచ్చటగా వుంది నాయనా, మనం ఎన్నాళ్ళనుంచో ఒకళ్ళ నొకళ్ళం ఎరిగున్నట్టు అనుభూతి కలుగుతోంది. మళ్ళీ ఆ కోటు తొడిగేసుకున్నావా? Order Pass చేశావుగా మీరు అని పిలవనులే. దాన్ని ఆ కోటు స్టాండుకు తగిలించెయ్యి. ఆ బూట్లు కూడా విప్పెయ్యి. కాళ్ళు కడుక్కుందువుగాని.

రఘు: ఆ బూట్లు లేకపోతే నాకు రాత్రి నిద్ర పట్టదండి. నేను ఆఫ్రికాలో పని చేస్తున్నప్పుడు ఇరవైనాల్గు గంటలూ బూట్లతో ఉండడం అలవాటై పోయిందండి. Ofcourse అవి అక్కడ చాలా అవసరం అనుకోండి. ఆ కీకారణ్యాల్లో అడుగుతీసి అడుగు పెడ్తే పాములు. రకరకాల విషకీటకాలు. బూట్లు లేకుండా ఒక్క క్షణం పని

చెయ్యలేమండి. ఇప్పుడు నేను ఆఫ్రికా విడిచి పెట్టినా ఈ బూట్లని మాత్రం విడిచి పెట్ట లేక పోతున్నాను. రాత్రిళ్ళు ఇవి లేనిదే నిద్రపట్టదు. ఇవి విప్పేస్తే కనీసం ఇంతటి బరువు గల రాళ్ళు నా రెండు కాళ్ళకి కట్టు కోవాలి సుఖ నిద్రకోసం.

అచ్యు: (నవ్వుతూ) గొప్పవాడివయ్యా!

రఘు: అన్నట్టు అచ్యుత రామయ్యగారూ మీ కథలూ వ్యాసాలూ, పత్రికల్లో చదివి మీరు ముసలివాళ్ళు అనుకోలేదు సుమండీ. అంటే పెళ్ళి కాని teen aged boy అనుకున్నాననుకుంటున్నారేమో. అదీ కాదు. 30-40 మధ్య ఉంటుందనుకున్నాను వయస్సు. రచనలలో మీ భావ ప్రకటన ప్రత్యేకించి మీ శృంగార రసపోషణ చదీ కి యువరచయితలు అనుకున్నాను. మీ 'రాగరంజని'లో ఆ సన్నివేశం. అదే వెన్నెల మంచులో మంచి వడపోతగా కురుస్తుంటుంది. యమునానది గలగల స్వనంతో ప్రవహి స్తుంటుంది. తాజమహల్ పాలరాతి స్తంభాన్నాకొని నందిని తన ప్రియుడి కోసం నిరీక్షి స్తుంటుంది. అప్పుడు నందినిలో చెలరేగిన భావావేశం ఓహ్! ఎంత గొప్పగా ఉందనుకున్నారు. నిజం చెప్పొద్దూ. నేనెలా feel అయానో చెప్పనా? ఏదీ మీరు చెప్పకోండి చూద్దాం.

అచ్యు: నేనే నందిని ప్రియుణ్ణి అయితే బాగుండునని కదూ?

రఘు: కాదు-నాకు సిగ్గేస్తుంది. నేను చెప్పను.

అచ్యు: నీకు సిగ్గా? అదేమిటయ్యా అలా పెళ్ళి కూతురులా ముడుచుకు పోతున్నావు.

రఘు: మరి చెప్పమంటారా? నేనే ఒక అమ్మాయినయుంటే మీతో తప్పక లేచి పోదును.

అచ్యు/రఘు: (ఇద్దరూ నవ్వుతారు).

అచ్యు: మరి నీ రచనలను చదివి నేనేమనుకున్నానో తెలుసా 'విలాసిని' నీ కలం పేరని నాకు తెలీదు. మొన్న మొన్నటి వరకూ అమ్మాయ్ అనుకున్నాను. కాని నీ రచనలు స్త్రీ మనస్తత్వానికి భిన్నంగా ఉండేవి. నీ కథానాయికలందరూ Manly గా ఉంటారు. Shoo- ting, Riding, కొండ లెక్కడం చేస్తారు. ఆడది ఏమిటి చెప్మా ఇలాంటి రచనలు రాస్తోంది అనుకునే వాణ్ణి. తరువాత పత్రికల వాళ్ళు 'విలాసిని' అసలు పేరు రఘునాథరావు అని పరిచయం చేస్తే తెలుసు కున్నాను నువ్వు కుర్రాడివని, నీ కథా శిల్పంలో ఒక ప్రత్యేకతుంది నాయనా. ప్రత్యేకించి సాహస పూరిత మైన సన్నివేశాల్ని కళ్ళకు కట్టినట్టు చిత్రించడం నీ specia- lity. నీ రచనల ద్వారా నన్ను ఆకట్టు కున్నావు. నీతో ఒక రోజు సరదాగా కాలక్షేపం చేద్దామని నీకు ఉత్తరం వ్రాశాను. ఉత్తరం అందిన తక్షణం బయలు దేరి వచ్చావు చాలా సంతోషం.




రఘు: No...No... అందులో పెద్ద ఇదేముంది లెండి. ఇది నా అదృష్టం. మీ లాంటి వాళ్ళ ఆహ్వానాన్ని అందుకొనే భాగ్యం నాకు కలిగింది. అది నా సుకృతం. మీ ఉత్తరం చూడగానే నాలో సంతోషం కట్టలు తెంచుకుంది. నాకళ్ళని నేను నమ్మలేక పోయాను. సాహిత్య సరస్వతులు అచ్యుతరామయ్యగారు ఆహ్వానం పంపించారంటే నేను అసలు నమ్మలేక పోయాను- వెంటనే నా అన్ని Engage- ments కాన్సిల్ చేసుకుని హుటాహుటిన బయలుదేరి వచ్చాను. నేను అసలు...(Sudden గా ఆగి) అచ్యుత రామయ్యగారూ! Please get up on that Bench బెంచీ ఎక్కండి Quick, Quick

రఘు: Stop no more discussion. ముందు బెంచీ ఎక్కండి... అదీ... అద్గదీ. ఆ గోడ గడియారం తలుపు తియ్యండి. ఎక్కడ దొరికిందండీ మీకీ వాచీ. మొన్న వంది కొండ త్రవ్వకాల్లో దొరికిందేవిటి? Dam old.

అచ్యు: ఏం?

రఘు: ఏమేమిటండి. ఇప్పుడు టైమెంత? ఏడూ నలభై అయిదు. అలా చూస్తా రేమిటండీ? నాది Indian standard time. మీ గడియారం చూడండి ఏడూ ముప్పై చూపెడు తోంది. పావుగంట slow. ఎక్కడ దొరికిందండీ మీకీ గడి యారం? చప్పుడు మాత్రం ఊరు అదిరిపోయేటట్టు టక్కు టక్కున కొడుతుంది. ఈ టైము చూసేగా మరి మీరు అప్పల కొండని స్టేషనుకి పంపించారు. నేను బండి దిగి సగం దూరం వచ్చాక మధ్య దారిలో తగిలాడు. అందులోనూ ఏ ఊర్లో భూకంపం వస్తుందోగాని 5 నిమిషాలు before timeకి వచ్చేసింది బండి. ఊ! సరిగ్గా 7-45కి కరెక్టు చెయ్యండి. అది... రైట్. తప్పుడు టైమ్ చూపే వాచీలను చూస్తే నా ఒళ్ళు మండి పోతుంది. సుత్తి పట్టుకొని పగలగొట్టెయ్యాలని బుద్ధి పుడుతుంది- ఆ! జాగ్రత్తగా దిగండి. ఆ Table మీద అలారమ్ టైమ్ పీస్‌ని కూడా ఆ చేత్తోనే correct చేసెయ్యండి. గుడ్డోడికి తాగుబోతోడు జతలాగ రెండూ ఒక్కలాగే నడుస్తున్నాయి.

అచ్యు: బాబూ చెప్పకేం గాని ఆ గోడ గడియార మంటే నాకూ అసహ్యమే దరిద్రగొట్టుది. జీవితంలో ఒక్కసారి కూడా అవసరానికి cor- rect గా time చూపదు. అంతా ఆ తాగుబోతు ముండా కొడుకు లక్షణాలే.

రఘు: త్రాగుబోతా? Drunkard who is he? ఎవరా పురుషో త్తముడు.

అచ్యు: వాడే బాబు. వాడి పేరు వరహాలు. వాడూ నేను కలసి కొన్నాళ్ళు బర్మాలో వ్యాపారం చేశాం. వాడి తాగుడు మూలాన వ్యాపారంలో దెబ్బతిన్నాము. తరువాత తిరిగి స్వదేశానికి వచ్చేశాం. అంతటితో వ్యాపారానికి స్వస్తి చెప్పి రామా! క్రిష్ణా !అంటూ ఇంట్లోనే ఉంటు న్నాను. నాకు చిన్న తనం నుంచి సాహిత్యంలో అభిరుచి ఉండటం వల్ల ఏదో అప్పుడప్పుడు రచనలు చేస్తూ కాలం గడుపు తున్నాను.

రఘు: మరి వరహాలుగారు ఇంకా మందు కొడ్తున్నారా?

అచ్యు: లేదు బాబు ఇప్పుడు చచ్చి మరో లోకంలో ఉన్నాడు. త్రాగుడు ఎక్కువయి సంవత్సరం క్రితమే చచ్చాడు. వాడి స్మృతి చిహ్నంగా ఆ వాచీ గోడకి తగలెట్టి మరీ చచ్చాడు. ఆ వాచీ ఆ వెధవదే. దరిద్రగొట్టు వెధవని దరిద్రగొట్టు వెధవ.

రఘు: Stop. Please Stop. మరీ తిట్టకండి. నేను భరించ లేను - త్రాగుబోతులంటే నాకు వల్లమాలిన అభిమానం.

అచ్యు: అభిమానమా?

రఘు: Exactly. త్రాగుబోతు వాళ్ళని మనం ఏవగించుకొనే బదులు ఆ

త్రాగుడికి గల కారణాన్ని మనం అమాకీ తీస్తే వాళ్ళని అభినందిస్తాం. For example దేవదాసు ఎందుకు మందు గాడయారంటారు? ఏవిటి? పార్వతిమీద ప్రేమ ఎక్కువై పో యింది... కొంచెం ఇలా దగ్గరగారండి. ఇక్కడెవ్వరూ లేరుకదూ? ఆ! ఉన్నా నాకు భయం ఏమిటిలెండి? నేను చాలా ముక్కు సూటిగా పోయే రకాన్ని. నేను కూడా కొంచెం మక్కేసుకుంటాను.

అమ్మ: నువ్వు తాగుతావా?

రఘు: Ofcourse మీ వరహాలంతటి త్రాగుబోతుని కాకపోయినా ఎప్పుడూ నా టేబులో ఒక bottle సిద్ధంగా ఉంటుంది. ఇదిగో (హ్హిహ్హి అని నవ్వుతాడు). నా త్రాగుడికి కారణం నా 'షికంభో-' అది నా ప్రియురాలు. (గొంతుక రుద్దమవుతుంది). Dear 'షికంభో-' ప్రేయసీ. ఏ లోకంలో ఉన్నావ్. నన్ను ఏకాకిని చేసి పోయావ్ కదూ (ఏడుస్తాడు).

అమ్మ: ఊరుకో నాయనా ఊరుకో. ఎవరు నాయనా ఆ షికంబో?

రఘు: నేను ఆఫ్రికాలో పనిచేస్తున్నప్పుడు నాకు ఒక నీగ్రో అమ్మాయితో పరిచయం అయింది. అది నడుస్తుంటే కారు మేఘం కదలాడుతు న్నట్లు ఉండేది. సాయంకాలం అయేసరికి నా Tent ముందు మంటలు పెట్టి దాని చుట్టూ గెంతుతూ నృత్యం చేసేది. రెండు మనిషి పుర్రెల నిండా నాటుసారా తాగేసి నృత్యం చేస్తుంటే చెట్లు చేమలూ దద్దరిల్లి పోయేవి. నా తోటి Indian friends అందరూ అది పిచాచి నృత్యం అని హడలెత్తి tentలు విడిచి పెట్టేసి పరుగు లంకించు కొనేవారు. నాకు మాత్రం మహదా నందంగా ఉండేది. శివుని వక్షస్థలం మీద పాదాలు మోపి నృత్యం చేస్తున్న అపర పార్వతీ దేవా అనిపించేది.

అమ్మ: (బితుకుగా) అలాగా?

రఘు: మీరు మాడలేదుగాని అమృతరామయ్యగారూ ఎంత lively గా ఉండేదను కున్నారు. (pause) ఏమిటి వాచీకి అలారం ఇస్తున్నారు.

అమ్మ: అవున్నాయనా. అయిదు నిమిషాలు తక్కువ ఎనిమిదికి అలారం పెట్టాను.

రఘు: Stop. కొంపదీసి ఏ ఊరైనా ప్రయాణం పెట్టుకున్నారేమిటి? ఏమండోయ్ గురువు గారూ! నన్ను పిలిపించి మీరు ఏదైనా ఊరు వెళ్ళొద్దామని చూస్తున్నారేమిటి? అదేం కుదరదు. మూడు రోజుల దాకా మనం ఇక్కడే మకాం. Excuse me. నాధోరణి మీకు బోర్ గాని కొట్టేస్తోందేమిటి? అలా అయితే చెప్పండి బాబు ఇప్పుడే పోతాను.

అమ్మ: అయ్యో! ఎంతమాట అదేంకాదు. నాకు సరిగ్గా 8 గం..కి ఒక పమంది. దానికి ప్రిపేరవడానికి అలారం పెట్టాను. తర్వాత చెప్తాను ఆపనేదో. ఆ ఇంతకీ నీ షికంబో—

రఘు: ఆ!-- ఎంతవరకొచ్చాను? దాని నృత్యం దగ్గరికి కదూ! దానితో పరిచయం అయిన కొన్నాళ్ళకే నాకు తన నృత్యంతో పాటు మధుపానం కూడా నేర్పింది. నేను ఒక మనిషి పుర్రెడు తాగుతేనే Down అయిపోయేవాణ్ణి.

అమ్మ: ఏమిటి మనిషి పుర్రా?

రఘు: అవునండీ ఆ అడవిలో లీటర్‌లు, మిల్లీలీటర్‌లు ఎక్కడి వండి? మనిషి పుర్రేగా Standard measurement. జాంబజీ నదీ తీరాల్లో పండు వెన్నెలలో నన్నెత్తుకొని తిప్పుతూ ప్రేమ గీతా లాలపించేది. వెన్నెలలో వెక్కిరించేది. కవ్వించేది. గిచ్చేది. మరీ ముద్దొచ్చే వాణ్ణైమో చిట్టిముండ ముళ్ళ పొదల్లోను గభాలున ఎత్తేసి కిలకిల నవ్వేది. Tarzan లాగ నేనూ షికంబో చెట్ల మీద గూళ్ళు కట్టుకొని చిలకా గోరింకల లాగ కులికే వాళ్ళము. (ఏడుస్తూ) షికంబో ఏమైపోయావ్. అమృత రామయ్యగారూ!ఎక్కడికి వెళ్ళి పోయిందో నా షికంబో. దాన్ని నేను ఎంతగా ప్రేమించానను కుంటు



న్నారు? ఒకసారి ప్రణయకోపంతో అది నన్ను తంతే బంతి లాగ తుళ్ళి పోయాను. అయినా దాన్ని విడవలేదే - నా ఎదురుగా అది నరమాంసం తింటున్నా నేను అసహ్యించు కోలేదే షికంటో ఇది నీకు న్యాయమా?......అచ్యుతరామయ్య గారూ... నా షికం... (పెద్దగా ఏడుస్తాడు)

అచ్యు: ఏమిటి నీ ప్రియురాలు నరమాంసం తినేదా?

రఘు: అదే కదండి దాని తిండి.

అచ్యు: అయ్యబాబోయ్!


రఘు: భయపడకండి. అలా భయపడి పోతారేం? (బయట అరుపులు వింటూ) ఏమిటా అరుపులు. నక్క కూతల్లా గున్నాయి. ఆ కిటికీ మూసెయ్యండి (Pause) ఆ! ఎంతవరకొచ్చాను. నరమాంసం రోజూ అర్ధరాత్రి పన్నెండు గంటలకి స్మశానంలో గోరీలు తవ్వి కొత్తగా పాతిపెట్టిన శవాల్ని బయటకు లాగి తేగల్ని తినేసినట్టు తినేసేదండి. పిచ్చిముండకి గుండెకాయంటే ఎంత ఇష్టమో!

అచ్యు: (హడలిపోతూ) బాబ్బాబు. నీకు పుణ్యముంటుంది. నా గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయి. ఆంజనేయా ప్రసన్నాంజనేయా... తండ్రీ... ఇంకే విషయమైనా మాట్లాడుదూ నరమాంసం తప్పించి.

రఘు: భలేవారేనండి. ఇంత భయస్తులేమిటండీ మరీను. సరే మరి చెప్పను లెండి. అయినా ఇంకా చెప్పవలసిందేముంది లెండి? మా అనురాగం చూడలేక దేవుడు కళ్ళల్లో నిప్పులు పోసుకున్నాడు. హఠాత్తుగా ప్లేగొచ్చి 24 గంటలలో నా షికంటో చచ్చిపోయింది. నేను సరిగ్గా 48 గం... ఏకబిగిని ఏడ్చాను. మూడు నెలలు పిచ్చాసుపత్రిలో ఉన్నాను. ఇప్పుడిప్పుడే ఆ ప్రేమగాయం మానుతోంది. నా షికంటో నాకు శాశ్వతంగా దూరం అయినా, దాని సాంగత్యంలో నేర్చుకున్న ఈ సీసాని మాత్రం విడిచి పెట్టలేదు... ఆకలి దహించేస్తోంది... తినడానికి ఏమయినా పెడతారా Please.

అచ్యు: నా మతి మండిపోను. అయ్యో నాయనా ఇంతసేపూ నువ్వు భోజనం చేసావా అనే సంగతి కూడా అడక్కుండా నీతో బాతాఖానీలో పడిపోయాను. సాయంకాలమే hotel నుంచి carri- age లో భోజనం తెప్పించి ఉంచాను నీ మాటల్లో పడి భోజనం సంగతి కూడా మరచిపోయాను. భోజనమేమిటి నువ్వు మాట్లాడు తుంటే మరింకే విషయాలూ జ్ఞాపకానికి రావు. ఉండు నాయనా, తెస్తున్నాను కేరేజీ.

రఘు: (సన్నగా ఈలవేస్తూంటాడు).



అచ్యు: ఇదిగో నాయనా ఇలారా ఇక్కడ కూర్చో ఇదిగో పళ్ళెం. మంచినీళ్ళు ఇదిగో కేరేజి.

రఘు: పరవాలేదు లెండి. నేనే విప్పుకుంటాను. నాకు అలాంటి మొగమాటాలు లేవు తిండి దగ్గర. ఇలా ఇవ్వండి carriage (విప్పుతూ) మరి మీరు...

అచ్యు: నాది ఒంటి పూటే బాబు భోజనం. రాత్రిళ్ళు భోజనం పడదు.

రఘు: ఒంటిపూట భోజనమే ఆరోగ్యదాయకం అంటారు. నేను try చేసి చూశాను. రెండోరోజునే గిర్కి కొట్టేస్తానేమోనని భయం వేసింది. బ్రతుకుంటే బలుసాకు తినొచ్చునని ఇప్పుడు మూడు పూటలా దివ్యంగా భోంచేస్తున్నాను- ఏమిటి కోడిపలావులా వుంది. Splended. నా బ్రాందీకి తగిన Combination దొరికింది. (తింటూ బ్రాందీ sip చేస్తూ) బ్రాందీకి తగిన combination కోడిపులావే నంజుకావుసారాకి కబాబు పుల్ల combinationలాగ (తేనుస్తూ). మీరు బ్రహ్మచారులు కదూ? ఏమిటి అలాగు తెల్లమొహం వేసి చూస్తున్నారు. ఎలాగ పోల్చుకున్నానా అనా? very simple ఎదురుగా ఆంజనేయుడి పటం, చిందరవందరగా పడేసిన సామాన్లు. Hotel భోజనం. అన్నిటికంటే ముఖ్యమయినది ఊరికి ఆమడ దూరంలో విసిరి వెయ్యబడ్డ ఈ కొంపలో బితుకు బితుకు మంటూ కాపరం చెయ్యడానికి ఏ ఇల్లాలు ఒప్పుకుంటుందండి?...

అచ్యు: అవున్నాయనా నేను బ్రహ్మచారిని. నీ అంచనా correct.

రఘు: మీరు చాలా విచిత్రమైన మనుషుల్లా ఉన్నారు. అచ్యుతరామయ్య గారూ. మీ రచనలుశృంగారపూరిత కళాఖండాలూ. మీరు ఘోటక బ్రహ్మచారులూ, ఒకనాడు వ్యాపారులూ ఈనాడు రచయితలూ Quite Peculiar.

అచ్యు: (నిస్పృహతో) అవున్నాయనా. నువ్వన్నట్టు నా జీవితం చాలా విచిత్రమైనది. ఎప్పుడూ ఏదో అసంతృప్తితోనూ, భయంతోనూ కుమిలి పోతుంటాను.

రఘు: (భోజనం ముగిస్తూ) Thanks. బ్రహ్మాండ మైన భోజనం పెట్టారు. చూశారూ! సాధారణంగా మనదోను సగం సీసా. మీ కోడిపులావు చూసేసరికి పూర్తిగా లాగించేశాను. క్షమించాలి. కొంచెం అతిగా మాట్లాడుతున్నాను కదూ? అబ్బ! ఉక్కపోస్తుంది కదండీ, బయట ఇంతగా గాలి కొడ్తున్నా తలుపులు మూసేస్తే ఉడికించే స్తుంది. ఉండండి ఆ కిటికీ రెక్క తెరుస్తాను.

అచ్యు: ఒద్దు నాయనా చలిగాలి కొడుతుంది. (బితుకుగా అంటాడు).

రఘు: ఫరవాలేదండి (కిటికీ తీస్తాడు. ఒక్కసారి హోరుగాలి ఇంట్లోకి జొయ్‌మని కొడ్తుంది. (కిటికీ రెక్కలు ధన్‌ధన్‌మని కొట్టుకుంటాయి) ఆ!హా అబ్బాతుఫాను గాలిలా ఉందండి. అచ్యుతరామయ్యగారూ ఒక్కసారి అలా బయట ప్రకృతిని చూడండి. కాటుకలాంటి చీకటిలో భూమ్యాకాశాలు ఏకమైపోయాయి. హోరు గాలి. గాలికి ఎగరలేక మిణుగుర్లు అస్తవ్యస్తంగా కొట్టుకుంటున్నాయి. అటు చూడండి ఆ కారుమేఘం ఎలా ముందుకు క్రమ్ముకుంటూ వస్తుందో. ఆకాశం నుంచి భూమ్మీదకి దిగుతున్న భూతం లాగ.

అచ్యు: (యాంత్రికంగా) భూతమా?

రఘు: దూరంగా ఏమిటండీ తెలతెల్లగా కనిపిస్తోంది.

అచ్యు: అదా! అబ్బే ఏమీ కాదు. స్మశానం.

రఘు: Splendid. ఇప్పుడర్థమయింది. మీరు ఎందుకు బ్రహ్మ చారులై పోయారో. స్మశానానికి దగ్గరగా ఉండటంవల్ల స్మశాన వైరాగ్యం ఆవహించి ఉంటుంది. ఆ తెల్లటి దేమిటండి? తులసి కోటలా ఉంది. ఎవడిదండి ఆ గోరీ ఖబడ్దార్ కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. ఇంత కటిక చీకటి లోనూ.

అచ్యు: వాడిదే బాబూ. ఇందాక చెప్పాను. నరహరిది. నా ఇంట్లో వస్తే

అక్కడ పాతిపెట్టి తులసి పీని కూడా కట్టించాను. నా సగం ఆస్తి తాగేసినా, స్నేహితుడిగా వాడిపట్ల నా ధర్మం నిర్వర్తించాను... ఎక్కడికి నాయనా వెళ్తున్నావు? ఆ బ్రాందీ సీసా తీస్తున్నావేమిటి?

రఘు: ఇందులో మరో పది చుక్కలు మిగిలినట్లున్నాయి (తాగి) To the soul of వరహాలు. వరహాలు ఆత్మశాంతి కోసం ఇందాకే చెప్పాను కదండీ నాకు తాగుబోతులంటే అభిమానమని. Let his soul rest in peace.

అచ్యు: (అయిష్టంగా). ఊ! సరే. బాబూ ఆ కిటికీ మూసెయ్యి చలి దంచేస్తోంది. హాయిగా మంచం మీద కూర్చొని మాట్లాడు కుందాం.

రఘు: ఇదుగో మూసేస్తున్నాను (మూస్తాడు) పదండి (రెండడుగులు వేస్తాడు. మూసేసిన కిటికీగాలి ఒత్తిడికి ఒక్కసారి భళ్ళున తెరుచు కుంటుంది. బయట నుంచి జంఝామారుతం రయ్‌మని గదిలోకి ప్రవేశించి ఇంటిని ఊపేస్తుంటుంది. బయట పెద్దపెద్ద పిడుగలు విరుచుకు పడుతుంటాయి. ప్రకృతి వికృతంగా మారుతోంది. వీటికి తోడు గోడ గడియారం ఠంగ్ ఠంగ్ మని 8 గంటలు కొడ్తుంది)

అచ్యు: (కెవ్వున కేకవేసాడు పిచ్చివాడిలా). మూసేయ్! కిటికీ మూసేయ్. Please మూసేయ్. 8 గంటలయింది...8 గంటలు... అదిగో వరహాలు... వరహాలూ నన్ను చంపకు. నన్ను బ్రతకనియ్యి. ఆ... ఆ... ఆ... గొంతుకు నులిమెయ్యకు అబ్బా అబ్బా ఆ... చంపకు చంపకు ఆ... ఆ... (కెవ్వున మరోకేక పెట్టి పడిపోతాడు)

రఘు: ఏమిటండీ? ఏమి జరిగింది? అచ్యుతరామయ్య గారూ... అచ్యుత రామయ్యగారూ... అచ్యుతరామయ్యగారూ కొంపతీసి ముసలోడు బాల్చీతన్నే శాడేమిటి? ...నాడి బితుకు బితుకుమని కొట్టు కొంటోంది. అచ్యుతరామయ్యగారు... అచ్యుతరామయ్యగారూ.

అచ్యు: హా... అమ్మా (మూలుగుతాడు).

రఘు: హమ్మయ్య బ్రతికించాడు. బ్రతికేడన్నాడు...అచ్యుత రామయ్య గారు... లేవండి... అలాకూర్చోండి... ఏంజరిగిందండి అలా అయి పోయారు?

అచ్యు: ఏమిటీ. ఆ...ఎనిమిది గంటలయింది. వాడొస్తాడు. కిటికీలు తలుపులు అన్నీ మూసేయ్ నాప్రాణం తీసేస్తాడు.

రఘు: మళ్ళీ మొదలు పెట్టారేమిటండీ. ఇప్పుడేమయింది. ఎనిమిది ఎనిమిది గంటలని ప్రాణం తీసేస్తున్నారు ఇందాకటి నుంచి. ఇప్పుడు 7-50 అయ్యింది 8 గంటలంటా రేమిటి? మీ గడియారం చూడండి. ఓరి దీని తస్సాదియ్యా ఇదేమి గడియారం అండి బాబూ. ఇప్పుడు 7-50 అయితే అప్పుడే 8 గంటలు ధన్ ధన్‌మని కొట్టేసింది. అయ్యా! దాని ఖరీదు నేనిచ్చుకుంటాను. రేప్రొద్దుటే దాన్ని అవతల పారెయ్యండి. లేకపోతే నేనే దాన్ని పీకి అవతల పారేస్తాను. అదేం వాచీయండి. టైము సరిగ్గా చూపదు సరికదా, దానికి సరదా పుట్టినప్పుడల్లా గంటలు కొట్టేస్తుంటుంది. అయినా అచ్యుత రామయ్యగారూ! ఏం అలా అయిపోయారు దయ్యం పట్టినట్లు.

అచ్యు: (Shocked) దయ్యమా! అబ్బే అదేం లేదు... కాస్త మంచినీళ్ళు అందుకో బాబూ (తాగి) అమ్మా శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం. ఏమి ఖర్మరా తండ్రీ ఇప్పుడు 7-50 యే అయింది. అంటే 8 గంటలకు ఇంకా 10 నిమిషాలు మాత్రమే ఉందన్నమాట.

రఘు: Stop మీరు టైము చూస్తూ, కేకలేస్తూ, శివాలెత్తుతూ ఉండండి. నేను మరి సెలవు తీసుకుంటాను. నాకోటేది?

అచ్యు: బాబూ! నన్ను విడిచిపెట్టి వెళ్తావా? వెళ్ళకు నీకు పుణ్యముంటుంది. నన్ను ఒంటరిగా విడిచి మాత్రం వెళ్ళకు ఇదిగో ఇవి నీ చేతులు కావు.

రఘు: Alright. ముందు విషయాలన్నీ వివరంగా చెప్పండి. నేను వచ్చిన




దగ్గర నుంచీ చూస్తున్నాను. భయం భయంగా ఉంటున్నారు. మాట మాటికి ఆంజనేయుడు పటం వైపు చూస్తున్నారు. వాచీ టైము చూస్తున్నారు. 8 గంటలంటారు. వరహాలూ నన్ను చంప కంటు న్నారు. మూర్ఛపోతున్నారు నన్ను వెళ్ళొద్దని బ్రతిమిలాడు తున్నారు... ఏమిటి కథ?... అసలు సంగతి ఏమిటి? చెప్పండి... వివరంగా చెప్పండి. లేకపోతే ఒక్క క్షణం కూడా నేనిక్కడుండను.

అచ్యు: (రుద్ధ కంఠంతో) చెబుతాను బాబు- అంతా చెబుతాను. నీతో కాక ఇంకెవ్వరితో చెప్పకోను నా గోడు. అందుకే ఈ రోజు నిన్నిక్కడకు రప్పించాను.

రఘు: సంశయించకుండా చెప్పండి అచ్యుతరామయ్యగారూ.

అచ్యు: నేను మరో పదినిమిషాల్లో చచ్చిపోతాను.

రఘు: (విరగబడి ఫకాలున నవ్వాడు.)

అచ్యు: నవ్వకు...అలానవ్వకు- నాకు భయంగా వుంది.

రఘు: లేకపోతే ఏమిటండీ. మీరు కేవలం రచయితలే అనుకున్నాను. జ్యోతిష్యశాస్త్రం కూడా వచ్చునన్నమాట. లేకపోతే మీచావుని గంటలతో సహా అంత Accurateగా చెప్పేస్తున్నారు.

అచ్యు: నిజం నాయనా. ఇహ నా జీవితం ఈ భూమ్మీద మరో పది నిమిషాలు మాత్రమే.

రఘు: ప్చ్! ఉన్న పది చుక్కల బ్రాందీ కూడా వరహాల ఆత్మశాంతికి పట్టించేశాను. మీరు shockలో ఉన్నారు దీనికి తగిన మందు మందుకొట్టెయ్యడమే.

అచ్యు: హాస్యం కాదు నాయనా నిజమే.

రఘు: Oh! I see అంటే మీరు సరిగ్గా 8 గంటలకు ఆత్మహత్య చేసుకుంటారా? చేసుకోండి చూద్దాం.

అచ్యు: లేదు. హత్య చెయ్యబడతాను.

రఘు: Murder- ఎవడావింస్ వాడి నెత్తురు సిప్ చేస్తాను. చెప్పండి briefగా. ఎవడా హంతకుడు? పేరేమిటి? ముసుగు మనిషా? నాటు రకం ఖూనీకోరా? sophisticated మర్డరరా?

అచ్యు: మనిషి కాదు నాయనా... దయ్యం.

రఘు: దయ్యం! Devil (విరగబడినవ్వుతూ) Murder by a devil. దయ్యం చేసిన హత్య గురువు గారూ కథ చెప్తున్నా రేమిటి?

అచ్యు: అసలే నేను భయంతో సగం చచ్చిపోతున్నాను. నీ హాస్యాలతో ఉన్న కాస్త ప్రాణం ముందే నువ్వు తీసెయ్యకు. (రుద్ధకంఠంతో) నిజం బాబు, సరిగ్గా ఈ రోజు రాత్రి 8 గంటలకి నన్ను ఒక దయ్యం చంపేసి నా వజ్రపుటుంగరం తీసుకుపోతుంది.

రఘు: (ఇప్పుడు సీరియస్‌గానే ఉన్నాడు) Peculiarగా ఉందే. ఈ రోజు రాత్రి 8 గంటలకు మీరు చంపబడనున్నారు. Good very good హంతకులు దయ్యం గారు. Quite Possible. గాని మిమ్మల్ని మీదగ్గరున్న వజ్రపు టుంగరం కోసం చంపడం అనేది Is it reasonable ? Ofcourse it is reasonable. ఆ... ఆ... వజ్రపుటుంగరం ఆ దయ్యం దగ్గరగాని దొబ్బేశారేమిటి లేకపోతే దయ్యానికి వజ్రపుటుంగరం మీద అంత పట్టింపు దేనికి.

అచ్యు: అవున్నాయనా. ఆ దయ్యానికి ముఖ్యంగా కావలసింది వజ్రపు టు ంగరమే. దాన్ని చేజిక్కించు కొనే ప్రయత్నంలో అవసరమైతే నా ప్రాణాలు కూడా తీస్తానని శపదం చేసింది... ఆ వజ్రపుటుంగర మంటే నాకు పంచ ప్రాణాలు... ఎలా విడిచి పెట్టి పోగలను?

రఘు: పోనిద్దురూ! మీ ప్రాణాల కంటేనా పోతే పోయింది వెధవ వజ్రపుటు ంగరం. ఒక పని చెయ్యకూడదూ? సరిగ్గా 8 గంటలకు ఆ దయ్యాన్ని మీరే పిలిచి వజ్రపుటుంగరం ఇచ్చేసి ఒక సలాం కొట్టకూడదూ!

అచ్యు: అయ్యో అది నా కష్టార్జితం. నా ప్రాణం పోయినా దాన్ని ఒదులు కోలేను. బాబూ రఘూ! అసలు విషయం చెబుతున్నాను. నీ రచనలు తప్ప నువ్వెవరో నాకు తెలీదు. ఎందు చేతనో నీ రచనలంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. నీ సాహసపూరితమైన కథలు చదువు తుంటే నా ఒళ్ళు జలదరించి పోయేది. ఇతటి సాహసపూరితమైన కథలు రాసే రచయిత తప్పకుండా సాహసికుడే అయుంటాడని ఊహించాను. అందుకే ఈ రాత్రి నా వజ్రపుటుంగరాన్ని, నా ప్రాణాల్ని కాపాడు కుందుకు తోడుగా నిన్ను 'సాహిత్యచర్చ' అనే మిషతో రప్పించాను. ఇదీ అసలు సంగతి. ఇప్పుడు నా సర్వస్వం నా ప్రాణం నీ చేతుల్లో ఉన్నాయి. నన్ను రక్షించు అందుకే నిన్ను రప్పించాను. రక్షించు బాబూ.

రఘు: (Carelessగా నవ్వి) ఏమీ ఫరవా లేదండి. హరిహరాదులు దిగివచ్చినా మిమ్మల్ని గాని మీ వజ్రపుటుంగరాన్ని గాని ఏమీ చెయ్యలేరు. నా కంఠంలో ప్రాణం ఉండగా మీకు ఏమీ ఫర్వాలేదు. అయినా ఇదంతా కేవలం మీ భ్రమండి. దెయ్యమేమిటి రావడ మేమిటి? అయినా దయ్యాలు మనల్ని ఏం చేస్తాయండి? అనవస రంగా హడలిపోతున్నారు. What a wonderful person you are? దయ్యాలంటే ఇంత వయస్సొచ్చినా మీకూ భయమే? చంటికుర్రాడిని పిలిచి దెయ్యంరా బాబూ! ఏదీ... ఏదీ... చూపించు పెళ్ళాడుతానంటాడు. మీరు గజగజ లాడిపోతు న్నారు. అసలు విషయం... ఈ రోజు వస్తున్నానని మీకు దయ్యం చెప్పిందా?

అచ్యు: అదొక పెద్ద కథ బాబు! నేను వరహాలు కలిసికొన్నాళ్ళు బర్మాలో వ్యాపారం చేశామని చెప్పాను గదూ. అక్కడవాడు త్రాగుడు మరిగి వ్యాపారం పట్టించుకోక పోవడం వల్ల వ్యాపారం దెబ్బతింది. బర్మాలో ఉంటుండగానే వరహాలు పెళ్ళాం, పిల్లలు కలరాతో చచ్చిపోయారు. దాంతో వాడికి మరీ తాగుడు ఎక్కువై పోయింది. మరెందుకులే వ్యాపారమని స్వదేశం తిరిగొచ్చేశాం. అప్పటికే వాడి ఆస్తితో సహా నా ఆస్తిలో సగం వరకూ కర్పూరంలా హరించేశాడు. ఇక్కడకు వచ్చిన తర్వాత కూడా రోజూ త్రాగుడికి డబ్బు తెమ్మని నా దగ్గర డబ్బు తీసుకు పోతూండేవాడు. అలా ఒక సంవత్సరం పాటు అడిగినప్పడల్లా పాపం స్నేహితుడు కదా అని ఇచ్చాను అలా అని ఎన్నాళ్ళని ఇవ్వగలను. డబ్బుతోడుకు పోతోంది. ఒక రోజు...




***

# (Flash Back)

వరహాలు: (త్రాగి తూలుతూ) అచ్యుతరామయ్యా! --Oh--My dear అచ్యుతరామయయ్యా... ఎక్కడున్నావయ్యా... ఏ దారీ లేదాయె నాకీ జగానా... నాకీజగానా.

అచ్యు: ఏమిటా త్రాగుబోతు వేషాలు. మర్యాద మప్పితం లేకుండాను.

వరహాలు: (నవ్వుతూ) మర్యాదా! నీకూ నాకూ మర్యాదేమిటి? Partnersమి. మనిద్దరం ఒకే కంచంలో నిద్రపోయాం క్షమించాలి అదే ఒకే మంచంలో నిద్రపోయాం. Ofcourse ఒకే కంచంలో తినలేదనుకో కారణం నా food వేరు. food food అంటే జ్ఞాపకం వచ్చింది మన food ఇవ్వాల్టికి అయిపోయింది.

అచ్యు: (చిరాగ్గా) ఏమిటి?

వర: Fuel అయిపోయింది. బండికి పెట్రోలు అయిపోయింది. ఇదిగో సీసా ఖాళీ.

అచ్యు: అయితే నన్నేం చెయ్యమంటావు?

వర: భిక్ష పెట్టు. సురాభిక్ష... సురాభిక్ష ప్రసాదించి కావరాదా బిరానా! కావరాదా కనికరానా.


అచ్యు: ఊరుకో వెధవ వేషాలూ నువ్వున్నూ ఎప్పుడు పడితే అప్పుడు డబ్బివ్వడానికి ఇక్కడేం Bank లేదు. వాదగ్గర చిల్లి గవ్వ లేదు.

వర: ఏమిటి మైకంలో సరసాలాడు తున్నాను గదా అని నిజంగా భిక్ష పెట్టినట్లు మాట్లాడుతున్నావు. బర్మాలో ఆర్జించిన కష్టార్జితమంతా నీ దగ్గరుంది. నీ చేతుల్లోనే పోశాను. ఎంతుందో నేను నీకు లెఖలడగలేదు. గాని ఒకటి మాత్రం నిజం. నేను drink నేర్చుకొని 5 సం..లే అయింది. నేను మరో పది సంవత్సరాలు రాత్రింబవళ్ళు మందు కొట్టినా నీ దగ్గరున్న నా డబ్బు చెల్లదు. చెల్లిపోతుందనే భయం నీకక్కర లేదు. నేనే మరో ఆరు నెలలకి ఈ లోకం నుంచి సెలవు తీసుకుంటాను. అప్పుడు ఆ మిగతా సొమ్మంతా నీదే... ఏమంటావు? ...గొణుక్కోకుండా ఒక వెయ్యి రూపాయలు ఇలా పారెయ్యి.

అచ్యు: వెయ్యికాదు. గియ్యికాదు. ఏమిటేమిటో నీ ఇష్టం వచ్చినట్టు లెక్కలు కడ్తున్నావు? మాటిమాటికి బర్మాలో నేను ఆర్జించిన సొమ్ము, నేను ఆర్జించిన సొమ్ము అంటావు. ఎంత ఆర్జించావేమిటి? దానికి అప్పుడే ఇప్పుడు రెండింతలు తాగేశావు. ఆ మాట కొస్తే సరిగ్గా లెక్కలు కట్టానంటే నువ్వే నాకెంతో బాకీ పడున్నావు పోనీ స్నేహితుడివి పాడైపోయావు గదా అని అడిగినప్పుడుల్లా దయతలచి డబ్బిస్తుంటే, మీది మిక్కిలి నీ డబ్బే నాదగ్గరున్నట్టు మాట్లాడుతున్నావు.

వర: (నిర్ఘాంతపోతూ) అచ్యుతరామయ్యా. నమ్మి [illegible]లో నా ఆర్జన పోస్తే మోసం చేస్తావా? ఏదీ నీ గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పు. ఆ భగవంతుడి ముఖంచూసి చెప్పు. ఇంకా నీ దగ్గర నా డబ్బులేదూ. మాట్లాడకు. నాకళ్ళలోకి సూటిగా చూసి చెప్పు. అన్యాయం మంచిది కాదు సుమా.

అచ్యు: నీతో నాకు మాట్లేమిటి? త్రాగుబోతువి... ఇదిగో నువ్వడిగిన వెయ్యిరూపాయలు. ఇదే ఆఖరుసారి. నాదగ్గర నీ డబ్బు లేదు. ఇహ నా దగ్గర నుంచి నీకు గుడ్డి గవ్వయినా రాదు. నీకూ నాకూ ఈ క్షణం నుంచి ఏ సంబంధం లేదు. ఇన్నాళ్ళు స్నేహితుడివి గదా అని కనికరించి డబ్బిచ్చి నందుకు నాకే తిరిగి లెక్కలు చూపెడుతున్నావు. ఎవరయినా వింటే నీ డబ్బు నే పడేసుకున్నానని అనుకోవడానికి అనుకుంటే అనుకోని నాకేం భయం గాని... ఇహ దయచెయ్యి, మళ్ళీ నాగడప తొక్కావా పోలీసులకి అప్పజెప్తాను.

వర: భేష్! స్నేహితుడివని నమ్మినందుకు తగిన శాస్తి చేశావు. ఒకటి గుర్తుంచుకో అమృతరామయ్యా! పైన భగవంతుడున్నాడు. ఇక్కడ తప్పించుకున్నా అక్కడ సమాధానం చెప్పవలసుంటుంది. ఏ జన్మలో ఏ పాపం చేశావో ఈ జన్మలో పెళ్ళీ పెడాకులు లేక ఒంటరిగా కొరివి దయ్యంలా ఈ కొంపలో బితుకు బితుకుమంటూ కునుకుతున్నావు. ఎందుకయ్యా నీ కింకా డబ్బువ్యామోహం. ఈ వెయ్యి కూడా నువ్వే తిని బాగుపడు. (విసిరికొడ్తాడు.) (విచారంగా) ఎంత మాటన్నావు అమృత రామయ్యా. నీ గుమ్మం తొక్కొద్దన్నావు కదూ. పూటకి ఠికానా లేని నిన్ను కనికరించి, చేరదీసి నాతో బర్మా తీసుకువెళ్ళి నా వ్యాపారంలో నిన్ను భాగస్వామిని చెయ్యడమే కాకుండా, నా ఆర్జన యావత్తూ నీ చేతుల్లో పెట్టాను. నా భార్యా పిల్లలు కలరాతో చచ్చిపోతే తట్టుకోలేక ఆ దారుణ దృశ్యాన్ని మరచి పోదామని త్రాగుడుకి అలవాటు పడ్డాను. నీ యావత్తు జీవితం నా పాదపూజ చేసినా నాఋణం తీర్చుకోలేవు. అలాంటిది. నన్ను నీ గుమ్మం తొక్కొద్దన్నావు. సంతోషం అమృతరామయ్యా. చాలా సంతోషం. సరే నేను కాదు. ఇహ నుంచీ నా కుక్క కూడా నీ గుమ్మం తొక్కదు... నా వజ్రపుటుంగరం నీ దగ్గరుంది. అది ఇచ్చెయ్ వెళ్ళిపోతాను.

అమృ: ఏం వజ్రపుటుంగరం

వర: నా భార్యది. ఈ లోకంలోదాని స్మృతి చిహ్నంగా మిగిలిందదొక్కటే. దాయమని నీకిచ్చాను. దాన్నిలా ఇచ్చేయ్. నేను వెళ్ళిపోతాను.

అమృ: రానురాను తాగుడెక్కువయి మతిపోతూందేమిటి? నీ కెన్నిసార్లు చెప్పాను. నేను ఎప్పటి కప్పుడు లెక్కలు correctగా వ్రాసి ఉంచుతున్నాను. కావలిస్తే ఎవరికైనా చూపించుకో ఇస్తాను. నువ్వు నాదగ్గర దాచిన నీ ఆర్జన ఏనాడో హరించేశావు. అది కాకుండా పైగా నాదగ్గర ఇరవై వేలు దాకా వాడుకున్నావు. కావలిస్తే లెక్కలు చూసుకో. ఎప్పటి కప్పుడు రాస్తూనే ఉన్నాను. నీకిచ్చిన సొమ్ముకి నీ వజ్రపుటుంగరం ఏనాడో జమకట్టేశాను. ఆ సంగతి నీకు ఏనాడో చెప్పాను. మైకంలో మరచిపోయుంటావు. ఇంకా నువ్వే నాకు 5వేలు బాకీ ఉన్నావు.

వర: అమృతరామయ్యా! ఎంతటి ద్రోహం. నా వజ్రపుటుంగరం కూడా కాజేస్తున్నావా? ఇంత ఘోరమా? నీకు దణ్ణం పెడతాను అదే నాకు మిగిలిన నా భార్య స్మృతి చిహ్నం. అదే నా సర్వస్వం నాకిచ్చేయ్. అది నా ప్రాణం....




అమృ: ఏమిటా... పిచ్చి... పిచ్చి... వాగుడు నువ్వూను. వజ్రపుటుంగరం మట...ఇంకెక్కడి వజ్రపుటుంగరం. ఉంగరం లేదు గింగరం లేదు ఫో ఫో పోతావా బయటకు గెంటేయమంటావా?

వర: అన్యాయం. దారుణం. పాపం అనుభవిస్తావు సుమా... నన్ను వెన్నుపోటు పొడుస్తావా. నమ్మించి మోసం చేస్తావా?... నిన్ను, నిన్ను... (heart attack) అబ్బా... అబ్బా... గుండె పోటు అబ్బా...

అమృ: ఏమిటి ఈ పాడుగోల.

వర: అబ్బా... గుండెపోటు... ఆ... హ... అమ్మా... అమృత రామయ్యా. ఒక్కసారి గుండెని పగల గొట్టేశావు గదటయ్యా... నేను చచ్చిపోతున్నాను. కాని ఒక్కటి మాత్రం నిజం. నిన్ను నేను విడిచి పెట్టను. నా వజ్రపుటుంగరాన్ని నేను విడిచి పెట్టను. చచ్చిపోయినా సాధిస్తాను. ఆ ఉంగరం నా భార్యది. అది నా సర్వస్వం. దాన్ని చేజిక్కించుకొనేదాకా దయ్యాన్నై నిన్ను వెంటాడుతూనే ఉంటాను. జ్ఞాపకం ఉంచుకో. సరిగ్గా సంవత్సరం తర్వాత ఈ రోజునే ఈ వేళకే (8 గంటలు కొడుతుంది). నా వజ్రపుటుంగ రాన్ని నేను తీసుకుపోతాను. దాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టను. అవసరమయితే నీ ప్రాణాన్నయినా తీసి దాన్ని ఆ రోజు నా చేజిక్కించుకుంటాను. ఖబడ్దార్! ఖబడ్దా...ర్ (చచ్చిపోతాడు)

అమృ: అరె! చచ్చిపోయాడు.

## (Flash Back ends)

అమృ: అప్పటి నుంచి నాకు ఇదొక భయంకర సమస్య అయికూర్చుంది. క్షణ క్షణం భయంతో చచ్చిపోతున్నాను. రాత్రిళ్ళు పీడ కలలు. ప్రతీరాత్రి కలలోకి వచ్చి ఆ వరహాలుగాడు పాడలు కొట్టించేస్తున్నాడు. మరో ఆరునెలలు మరో మూడు నెలలని బెదిరిస్తున్నాడు. నిన్న కూడా కలలోకి వచ్చి. మరి నీ ఆయుర్దాయం ఒక్క రోజు మాత్రమే అని వికటాట్టహాసం చేశాడు.

రఘు: (విరగబడి నవ్వుతాడు).

అమృ: రఘు. నీకు పుణ్యముంటుంది అలా నవ్వకు. నా నవనాడులు కృంగిపోతున్నాయి. ఈ విపత్తునుంచి రక్షించగలిగే మహానుభావుడు ఎవరా అని ఆలోచించాను. పరిచయం ఉన్న వాళ్ళతో మొరెట్టుకుంటే పరిహాసాలు చెయ్యడమే కాకుండా, వరహాలు ఆస్తిని మింగేసావని స్కాండల్స్ లేవదీస్తారు. ఆఖరికి అపరిచితుడవైన నిన్ను సాహిత్యచర్చ అనే మిషతో ఈ రోజు ఇక్కడికి రప్పించాను. నువ్వు నన్ను కాపాడాలి వచ్చి నీ కడుపున పుడ్తాను.

రఘు: Thank you అమృతరామయ్య గారూ Thank you. నాకు మహదానందంగా ఉంది. ఆఫ్రికా విడిచి పెట్టిన తర్వాత సరైన Adventures లేక ఛస్తున్నాను. ఇన్నాళ్ళకి మంచి chance దొరికింది. ఈ అవకాశం కల్పించినందుకు మీకు చాలా కృతజ్ఞుణ్ణి. వరహాలు దయ్యంతో ఈ వేళ నాకు పరిచయం పరిచయమేమిటి? ముఖాముఖీగా భేటీ. చూసుకోండి నా తడాఖా. వజ్రపుటుంగరం సంగతి దేవుడెరుగును. వాడితో మీముందు Dance చేయిస్తాను. కళ్ళారా చూద్దురు గాని పిశాచ నృత్యం - మీరెప్పుడూ దయ్యాల నృత్యం చూడ లేదనుకుంటాను Rock N Rollకి చాలా దగ్గరగా ఉంటుంది.

అమృ: రఘు బాబూ! నువ్వెప్పుడైనా దయ్యాల్ని చూశావా?

రఘు: A stupid question. మీరు ఇండియా, బర్మా తప్పించి మరే దేశం చూడలేదను కుంటాను. నేను ఉద్యోగ రీత్యా ఆఫ్రికా, జావా, సుమత్రా ఇంకా చాలా దేశాలు తిరిగాను. Of- course నేను



దయ్యాన్ని ఒక్కసారే చూశాననుకోండి. ఒకసారి మా అత్తగారు నా ప్రియురాలు షికాంబో తల్లి. అది గొప్ప మంత్రగత్తె అందులోనూ మన ఇండియాలో లాగ నాటు పిల్లంగి కాదు. African black magic లో ఉద్దండురాలు. నేనంటే దానికి కిట్టేది కాదు. దాని కూతుర్ని ప్రేమిస్తున్నానని నన్ను తప్పించి వాళ్ళ జాతి వాణ్ణి ఇంకెవరినైనా ప్రేమించమని కూతుర్ని నయాన భయాన చెప్పిచూసింది. ఒకసారి కూతుర్ని చావబాదింది కూడాను. నా షికంబో మాత్రం నన్ను తప్పించి మరో నరమానవుణ్ణి ప్రేమించనని భీష్మించుకు కూర్చుంది. ఇలాగ లాభం లేదని నన్ను హడల గొట్టించడానికి దాని మంత్ర శక్తి నంతా ఉపయోగించి నా మీదికి ఒక దయ్యాన్ని పంపింది.

అచ్యు:నీ మీదికా?

రఘు: కాకపోతే మీ మీదకా? దాని కూతుర్ని లవ్ చేసింది నేనండి. (నవ్వాడు అచ్యుతరామయ్య React కాకపోవడం గమనించి). I am sorry మీరు మూడ్స్‌లో లేరు. నా విట్టు పేలలేదు. ఒక రాత్రి నేనూ షికంబో చెట్టు కొమ్మల మీద నిద్రపోతున్నాం. పెద్ద ఇకఇకనవ్వు వినిపించింది. భూమి అదిరి పోయేలాంటి వికటాట్ట హాసం. హ్హాహ్హాహ్హా (నవ్వుతాడు) ఎందుకండి అలా ఉల్కి పడిపో తున్నారు.... ఇంకేముంది ఎదురుగాఏడడుగుల మానవఅస్థిపంజరం.. పళ్ళు పటపట కొరుకుతూంది... దాని కళ్ళల్లోంచి నిప్పురవ్వలు. తుళ్ళు తున్నాయి... చేతులు తిప్పుతుంటే ఇనపగొలుసుల్లాగ గళ్ళు గళ్ళుమంటున్నాయి... దాని పుర్రెమీద రెండు జడలు వేలాడు తున్నాయి. బహుశా ఆడదయ్యం అనుకుంటాను. నన్ను బెదర గొట్టాలని నానా వికృతపు చేష్టలు చేయడం మొదలెట్టింది. హడలి పోయి చచ్చి ఊరుకుంటావని... నా దగ్గిరా కంయ్ కంయ్‌లు... చూశాను... బాగా study చేశాను. దయ్యాల సైకాలజీ మీకు తెలీదనుకుంటాను. జడిస్తే జడిపిస్తాయి. మనం తిరిగి జడిపిస్తే తోక ముడుచుకుంటాయి. వాటికి మనిషిని Directగా చంపే శక్తి లేదు. మనం షాక్ వల్ల చచ్చి పోవాలేగాని అవి మనల్ని ఏమీ చెయ్య లేవు. నాకు ఈ Devils సైకాలజీ తెలుసునని ఆ పూర్ Devilకి తెలీదు. నా దగ్గర కుప్పిగంతులేస్తూంది... అలా దగ్గర దగ్గరగా వస్తూంది. రానిచ్చాను. మరింత దగ్గరగా రానిచ్చాను. అంతే... చెట్టుకొమ్మ మీద నుంచి హర హర మహదేవ్ అని ఒక్క Jump చేశాను దాని మీదికి.

అచ్యు: దయ్యం మీదికే?

రఘు: ఇలాంటి Silly ప్రశ్నలు వేయకండి. అమాంతంగా దాని రెండు జడలూ పట్టుకున్నాను. జేబులోనుంచి pen knife తీసి చక్‌మని కోసేశాను. ఇహ చూసుకోండి తమాషా. పిచ్చెత్తినట్లు కేకవేసింది. ఏడిచింది. నాకాళ్ళు పట్టుకొని నా పాదాల మీద దాని పుర్రెని

బాదుతుంది. క్లిక్ క్లిక్ జింబా, మిడియాలిడగో, జింబారి హోసా, డగో డగో అని ఏడ్చింది.

అమ్మ: అంటే?

రఘు: అదేనండి. ఓ! మీకు ఆఫ్రికా భాష రాదుగావాల సారు! నా జుత్తు నా కివ్వెయ్యండి. నన్ను రక్షించండి. మీ జోలికి రాను. నా మానాన్న నేను పోతానని.

అమ్మ: భూస్థాపితం చేసెయ్యవలసింది.

రఘు: No.No. Poor Devil. దాన్ని క్షమించి విడిచిపెట్టమని నా షికంబో ప్రాధేయ పడింది. All right sanctio- ned అన్నాను. అని విడిచి పెట్టేశానను కుంటున్నారా? NO No fears Dance చెయ్యమన్నాను. నేను విజిల్ కొడ్తాను. తదనుగుణ్యంగా dance చెయ్యమన్నాను. (రాక్ ఎన్ రోల్ విజిల్ వేస్తాడు) నా విజ్లిం గ్ devil dance చూసి షికంబో కూడా ఉండుకుంది. అదీ మొదలెట్టింది dance. నా ప్రియురాలు dance చేస్తోంటే నేనూ ఉండలేక పోయాను. నేనూ మొదలెట్టాను. అలా నేనూ. నా. ప్రియురాలు మా Devil friend కలిసి తెల్లవార్లూ Dance చేశాం. Very exciting dance (speedగా whistle వేస్తాడు. రానురాను స్థాయి ఇంకా ఎక్కువవుతుంది suddenగా stop చేసి) ఇహ తెల్లవారి పోతుందనగా రెండు జడలు చెయ్యం మొహాన్ని కొట్టి మళ్ళీ కనిపిస్తే నీ ఎముకల్ని మూటగట్టి జాంబిజీ నదిలో పారేస్తానని పొమ్మన్నాను. ఆ జడలు అందుకొని గురువుగారూ దాని తస్సదియ్యా ఒకటే పోడు. (పకపకనవ్వుతాడు).

(Table మీది టైంపీస్ అలారం కొట్టింది)

అమ్మ: మరో అయిదు నిమిషాలు మాత్రమే. వాడొస్తాడు. ఎలాగో ఏమిటో భగవంతుడా. బాబూ అంతానీదే భారం. ఎలా గట్టెక్కిస్తావో. శ్రీ ఆంజనేయా ప్రసన్నాంజనేయా.

రఘు: మీరు ఆ దండకం మానుతారా. నన్ను వెళ్ళి పొమ్మంటారా ఊఁ! లేవండి... సరిగ్గా 8 గంటలకి అలారం పెట్టండి. (అలారం పెట్టాడు) ఇహ మీరు నిశ్చింతగా ఉండండి. Be brave ఆ కిటికీలు తలుపులు అన్నీ తీసెయ్యండి.

అమ్మ: ఎందుకు? పద్దుబాబూ అలాగే మూసి ఉండనియ్యి. ఒక వేళ వాడు వచ్చినా రాకుండా కాపుదారిగా ఉండడం మంచిది.

రఘు: రానీయండి. వాడిరాక కోసమే గదా ఎదురు చూస్తున్నాను. సుస్వాగతం చెప్తాను. Welcome to the devil of వరహాలు మీరు మరీ అలా తోటకూర కాడలాగ వాలిపోతున్నారేమిటండీ. ఛాతీ ముందుకు తన్నిపెట్టి errect గా ఉండండి.

అమ్మ: అమ్మయ్యో!

రఘు: మొహం ఏమిటండీ అలా పెట్టారు. Purgative పుచ్చుకున్నట్టు సరదాగా ఉండండి.. Be in cheers. అది... అలా... O.K.Right రానీయండి. ఇహ రమ్మనమనండి చూద్దాం వరహాలుగాడ్ని.

అమ్మ: ఉండు బాబూ! ఒక్క క్షణం. ఇప్పుడే వస్తాను. (గదిలోకి వెళతాడు). ఇదిగో బాబు కాజెయ్యడానికి చూస్తున్న వజ్రపుటుంగరం.

రఘు: Wonderful. కళ్ళు మిరుమిట్లుగొలుపుతోందండి. దాన్ని భద్రంగా మీ మొలలో దాచుకోండి. ధైర్యంగా వుండండి.

అమ్మ: కాదు బాబు. ఇది నీ దగ్గరే ఉండనీ. ఈ గండం గడిచాక ఇచ్చేద్దువు గాని.

రఘు: అబ్బాబ్బ! గొప్ప ధైర్యస్థులండి. ఇన్ని చెబుతున్నా ఇంకా మీకు


VIP INNOVATIONS FLASH

Personal Private Telegram

Innovations DEPARTMENT OF VIP LUGGAGE VIJAYAWADA

| CLASS | TIME | OFFICE OF ORIGIN | DATE | WORDS |
|---|---|---|---|---|
| VIP | 9-30 A.M.-8-30 P.M. | Innovations | 22-10-85 | 33 |

DEAR VIP CUSTOMER

NEVER BEFORE (.)BUYFOUR VIPGET ONE VIPFREE(.)WORKS OUT TO ONE FOURTH DISCOUNT (.) OFFER IRRESISTABLE(.)RUSH TO INNOVATIONS IMMEDIATELY(.)AVOID DISSAPPOINTMENT (.)

INNOVATIONS

Senders Name & Address: Not to be Telegraphed

Innovations

* SOUTH INDIA'S NO.1 VIP SHOWROOM & SERVICE CENTRE

CHALLAPALLI BANGLOW, VIJAYAWADA PH: 64024

To enable quick delivery please visit at the earliest.

VIP INNOVATIONS FLASH

***ASSOCIATES:*** ***INNOVATIONS, 29/30, T.S.R. Municipal Complex, Visakhapatnam * INNOVATIONS, RITZ Hotel Road, Adarshnagar, Hyderabad * INNOVATIONS, Opp. Post Office, Chikkadapally, Hyderabad * INNOVATIONS, Brodiepet, Main Road, Guntur.**

అధైర్యమే. Thats alright ఇలా తెండి. మీకు అంత అధైర్యమయితే నా జేబులోనే పెట్టుకుంటాను (పెట్టుకుంటాడు).

అచ్యు: అబ్బ! ఇప్పుడు నాకు కాస్త మనస్సు స్థిమితంగా వుంది. ధైర్యం తోస్తూంది.

రఘు: అప్పుడే ఏమిటండి. ముందుకు చూద్దురుగాని నాతడాఖా (సర్దుకొని గంభీరమైన కంఠంతో). నరహోలు దయ్యానికి సుస్వాగతం- దయ్యం గారూ మీకోసం అన్ని ద్వారాలూ తెరిచే వుంచాను. నిర్భయంగా దయచెయ్యండి... come on... come on రండి. ఈ రోజుతో మీ పని ఆఖర్. (కోపంగా) ఒరేయ్ నరహోలూ! నేను హడిలి పోవడానికి అచ్యుత రామయ్య లాంటి ముసలి పీనుగుని కానురా. I am sorry excuse me. నేను ఆఫ్రికా అడవుల్లో తిరిగొచ్చాను. సింగ్ దాన్ని లవ్ ఆడాను. డొక్కచించి డోలు కట్టేస్తాను. ఏమనుకుంటున్నావో. మొగాడివైతే రారా... రా... రా... బస్తీమే సవాల్... దిగిపోరా చవటా... నీ Back bone విరి చేస్తాను... ఖబడ్దార్ నీ liver squeaze చేసేస్తానా... ఒరేయ్ నీ eye balls పీకేస్తాను. ఖడేరావ్... గాడిద కొడకా! ఎగిరి గుండెమీద తన్నేస్తాను.

(బయట గాలిహోరు ఎక్కువవుతుంటుంది).

అచ్యు: అదిగో వాడొస్తున్నట్టున్నాడు. ఆ గాలి ఎంత భయంకరంగా ఉందో!


రఘు: Please shut up I say. వస్తున్నావ్రటా- నర హోలు... Come on... రారా... అహ్హహ్హహ్హ. నాకు మహదా నందంగా ఉందిరా. నిన్ను జరాసంధుడిలాగ ఫెళఫెళ చీరేస్తానో.

(బయట పిడుగు పడింది)

ఈ తమాషాలు నా దగ్గర చూపించకురా. ఇంకొక్క నిమిషం మాత్రమే ఉంది నువ్వు పెట్టిన గడువుకి రారా. నీ ఇష్టం వచ్చిన రూపంలో రా. నిన్ను భూస్థాపితం చేసేస్తాను.

(బయటగాలి, పిడుగులు మరింత ఎక్కువౌతాయి. టేబిల్ మీద timepeace అలారం కొట్టింది)

రఘు: (విజయగర్వంతో నవ్వుతూ). ఎనిమిది గంటలయిపోయింది. Eight O' Clock. ఎక్కడండి మీ నరహోలు. ఆంజనేయుడి దగ్గరా కుప్పిగంతులు దెబ్బకి తోకముడుచు కున్నాడు. నరహోలు లేదు నీ దిబ్బాలేదు. అలా చతికిల బడిపోయారేమిటండీ. లేవండీ అచ్యుత రామయ్యగారూ... ఏవండోయ్ అచ్యుతరామయ్య గారూ ఇంకా ఆంజనేయదండకమే గొణుక్కుంటున్నారా?... 8 గంటలు అయిపోయిందండి అలా చూస్తారేమిటండి లేవండి.




అచ్యు: (ఆనందంతో) అయిపోయిందా. ఎనిమిది గంటలు అయిపోయిందా. బాబే. నా తండ్రే. నేను నీకు ఆజన్మాంతం ఋణపడుంటాను. నా చర్మం వలిచి చెప్పులు కుట్టించినా నీ ఋణం తీర్చుకోలేను. నన్ను ఈ ఆపదలో నుంచి గట్టెక్కించావు. వెయ్యేళ్ళు వర్ధిల్లు నాయనా.

రఘు: మీరు మరీ ఇదిగా నన్ను పొగిడేస్తున్నారు. ఏదో నాకు చేతనయిన సహాయం చేశాను. ఇహ మీరు నిశ్చింతగా నిద్రపోండి. ఇదిగో మీ వజ్రపుటుంగరం.

అచ్యు: ఒద్దు నాయనా! నీ దగ్గరే ఉండనీ. రేపు ప్రొద్దున్న ఇద్దువు గాని.

రఘు: ఇంకా భయమే? అయ్యోరామా!

అచ్యు: పాపం ప్రయాణంలో చాలా అలిసిపోయుంటావు. దానికి తోడు రాగానే నిన్ను ఈ గందరగోళం లోకి దింపాను. హాయిగా పడుకో నాయనా.

రఘు: నా మాటకేమిగానండి. మీరు నిశ్చింతగా నిద్రపోండి ఎన్నాళ్ళ నుంచి నిద్రలేదో... చలేస్తున్నట్టుంది కదూ... కిటికీలు, తలుపులు మూసెయ్యండి నాకోటు ఏదీ చలిగా వుంది.

అచ్యు: ఇదిగో నాయనా. తొడుక్కో... ఈ మంచంమీద పడుకో.

రఘు: Thank you. (ఆవలిస్తూ) మీరూ పడుకోండి. ఏమిటి మళ్ళీ ఆంజనేయుడి పటం వైపు దీనంగా చూస్తున్నారు. పడుకోండి... ఊఁ! Please lie down... Good Night లైటు ఆర్పేసేదా?

అచ్యు: వద్దు నాయనా. ఇవ్వాళ్టికి ఉండనీ.

రఘు: సరే మీ ఇష్టం... ఆ రగ్గు ఇలా పడెయ్యండి. ముసుగు తన్నేస్తాను.

అది- Good Night

అచ్యు: Good Night.

(కొంచెం సేపు నిశ్శబ్దం. గాలి బయట అలానే వీస్తోంది. గాని అంత ఉధృతంగా లేదు. చిన్న వర్షం కూడా ఆరంభించింది. గదిలో గోడ గడియారం టిక్ టిక్ కొడుతోంది. కొన్ని క్షణాల తర్వాత దూరంగా ఎవరో వస్తున్న చప్పుడు. మెట్లెక్కుతున్న చప్పుడు తలుపు తట్టారు. అచ్యుతరామయ్యగారూ, అచ్యుతరామయ్యగారూ అని పిలుస్తాడు.

అచ్యు: (ఉలిక్కి పడి) ఏమిటీ? ఎవరో పిలుస్తున్నట్టున్నారు.(మళ్ళీ పిలుపు) నన్నే! వీడెవడు చెప్మా. కొంపదీసి నరహోలు గాడేమిటి. అబ్బే! నా భయం గాని ఎనిమిది గంటలు అయిపోయింది... రఘు... రఘు బాబూ...

రఘు: (నిద్రలో చిరాగ్గా). ఏమైందండీ? మళ్ళీ ఏమొచ్చింది? అనవసరంగా నిద్ర disturb చేస్తున్నారు.

అచ్యు: కాదు నాయనా. బయట ఎవడో పిలుస్తున్నాడు.

రఘు: అబ్బబ్బ. ఏమిటండీ ఈ న్యూసెన్సు. పిలుస్తే వెళ్ళి తలుపు తియ్యకూడదూ. నన్ను లేపాలా?

అచ్యు: అలా కాదు.

రఘు: ఏదీ కాదు. దాని దుంప తెగింది కాని 8 గంటలు అయిపోయింది. ఇంకా భయమే. వెళ్ళి తలుపు తియ్యండి.

అచ్యు: అంతేనంటావా? సరే. సరే మెళకువగా ఉండు బాబూ. (తలుపు తిరిగి తట్టిన చప్పుడు) ఇదిగో వస్తున్నా (తలుపు తీసాడు. ఒక ముసలి వ్యక్తి ప్రవేశించాడు ఉండుండి దగ్గుతుంటాడు).

వ్యక్తి: మీరేనా అచ్యుతరామయ్యగారూ?

అచ్యు: అవును.

వ్యక్తి: నమస్కారం బాబూ. ఇల్లు కనుక్కోలేక ఈ చీకట్లో నానా ఇదైపోయాను. దాంట్లో పాడు ముసురు కూడా పట్టింది. అసలే ఉబ్బస రోగిని. తడుసుకుంటూ ఇక్కడికి వచ్చేటప్పటికి నా ప్రాణాలు పోయాయి. అచ్యుత రామయ్యగారూ ఉత్తరంలో స్టేషన్‌కి బగ్గీ పంపిస్తున్నానన్నారు.ఎక్కడా కనిపించలేదేం. గుర్రానికి గాని అస్వస్థతగా ఉందేమిటి?

అచ్యు: ఉత్తరమా! ఏమిటీ...... బగ్గీ పంపిస్తానన్నానా?

వ్యక్తి: అదేనండి స్టేషన్‌లో మీకోసం బగ్గీ సిద్ధంగా ఉంచుతానని రాసారు కదా! అని అడిగాను. అయినా ఫరవాలేదులెండి. కొంచెం ఆలస్యమయినా చేరుకున్నాను... ఉండండి బాబూ. తలుపు మూసేస్తాను. చల్లగాలి కొడుతూంది. అసలే ఉబ్బసపు రోగిని. (తలుపు మూసేస్తాడు).

అమ్మ: (అయోమయంగా) ఏమిటి? క్షమించాలి మీరెవరో.

వ్యక్తి: నేనే నండి రఘునాథరావుని. మీ ఉత్తరం అందుకొని లక్షణం బయలు దేరి వచ్చాను.

అమ్మ: (Shocked) మీరు రఘునాథరావుగారా! ఏమిటీ మీ పేరు రఘునాథరావుగారా! అంటే —

వ్యక్తి: అదేనండి. మీరు అమ్మనమని రాసిన రచయిత రఘునాథరావుని. ఏమిటి అలా విస్తుపోయి చూస్తున్నారు? నా వాలకం. చూసి ఏ అప్పయ్య పంతులో లేక ఒద్దావధాన్లో అనుకుంటు న్నారు కదూ... నేనే బాబు రఘునాథరావుని.

అమ్మ: (ఆశ్చర్యాన్ని కప్పిపుచ్చుకుంటూ). ఓహో అలాగా... ఆహ! ఒక్క నిమిషం. (రఘు దగ్గరకి వెళ్లి) రఘూ రఘూ-

రఘు: (చిరాగ్గా) నాకు తెలుసును. ఈ రోజునాకు నిద్ర పట్టనివ్వరు.

అమ్మ: శ్! మెల్లగా మాట్లాడు... ఆ ముసలాడ్ని చూశావా? వాడు నేనే రఘునాథరావునంటాడేమిటి?

రఘు: What! Shoot that Beggar. Just a మినిట్ (కొంచెం ఆలోచించి). Oh' I see. మీరు ఏమీ ఆందోళన పడకండి. ఇక్కడ దొంగల భయం ఉందన్నారు కదూ. మరేం పరవాలేదు. వీడేదో ఆ సరుకులాగే ఉన్నాడు. మాటల్లో పెట్టి ఇంకా వాడి పూర్తి వివరాలు కనుక్కోండి అప్పుడు తేలిపోతుంది. Red handedగా పట్టేద్దాం.

అమ్మ: సరే! (వ్యక్తి దగ్గరకు వస్తూ). క్షమించాలి నేను మీకు రాసిన ఉత్తరం సంగతే మరిచిపోయాను. అసలే వయస్సు మళ్లిందా. దానికి తోడు ఈ మధ్య సెరిబ్రల్ మలేరియా వచ్చిన దగ్గర నుండీ మరీ జ్ఞాపకశక్తి క్షీణించి పోయింది. ఇప్పుడు చెప్పింది మరో క్షణానికి జ్ఞాపకం ఉండదు. అందుకే ప్రతీ క్షణం నా విషయాలు నాకు ఎవరైనా జ్ఞాపకం చేస్తుండాలి. అందుకే నా కొడుకు నా దగ్గరే ఉండి అన్నీ జ్ఞాపకం చేస్తూంటాడు. అదిగో ఆ మంచం మీద పడుకొనున్నాడు కాస్త సుస్తీగా ఉంది. వాడు జ్ఞాపకం చేసే వరకు మీ ఉత్తరం మాటే జ్ఞాపకం రాలేదు... ఏమిటో ఇలా అయి పోయింది. బతుకు... మీరు ప్రస్తుతం ఎక్కడ ఉంటున్నారు?

వ్యక్తి: రాజమండ్రిలోనే నండి.

అమ్మ: ఓ! ఈ మధ్యన కొత్త రచన లేమైనా చేశారా?

వ్యక్తి: ఏదోలెండి. నా ఆరోగ్యం కూడా ఈ మధ్య అంతంతగానే ఉంది. క్రిందటి నెలలో 'పిచ్చికుక్క' అనే కథ రాసాను. 'యామిని' పత్రికలో పడింది. చూసే వుంటారు. దాని copy కూడా ఒకటి తెచ్చాను.

అమ్మ: రచయిత రఘునాథరావుగారే అని ఉందా. లేకపోతే మీ ఆవిడ పేరో, మీ అమ్మాయిపేరో పెట్టి రాశారా?

వ్యక్తి: అదేమిటండీ తెలియనట్టు అడుగుతారు. నా కలం పేరు 'విలాసిని' కదుటండీ. ఆపేరుతోనే నేను రచనల్ని చేస్తూంటాను.

అమ్మ: అయ్యో, అయ్యో, (ఆశ్చర్యంగా).

వ్యక్తి: ఏమయిందండి?

అమ్మ: ఏమీ లేదు. నా మతిమరుపుతనానికి నాకే ఆశ్చర్యంగా ఉంది. మీ పేరు 'విలాసిని' కదూ. చూశారా ఆ సంగతి ఇంత వరకూ గుర్తుకే రాలేదు. ఒక్క నిమిషం... (రఘుతో) రఘూ! రఘూ ఇదేమిటి అన్ని వివరాలు కరక్ట్‌గా చెప్పేస్తున్నాడు.

రఘు: వింటున్నాను వింటున్నాను. అదే ఆలోచిస్తున్నాను... ఇలా దగ్గరగారండి. (చెవిలో) వాడి పాదాలు వెనక్కి తిరిగున్నాయేమో చూడండి.



అమ్మ: కొంపదీసి దయ్యమేమిటి?

రఘు: శ్! ఖంగారు పడకండి. ముందు వెళ్ళి చూడండి.

అమ్మ: (వ్యక్తి దగ్గరకు వస్తూ) ఆంజనేయా తండ్రీ,

వ్యక్తి: మీరు ఆంజనేయ భక్తులా?

అమ్మ: అతనే మా కులదైవమండీ! మీరు అలా చీకట్లో కూర్చుండి పోయారు. ఈ లైటు దగ్గరకు రండి.

వ్యక్తి: ఇదిగో వస్తున్నా (వస్తూంటాడు).

అమ్మ: మీ పాదాలకి Slipperలు లేనట్టున్నాయి. ఏదీ వట్టి పాదాలతో ఈ చీకట్లో కంకర రాళ్ళలో ఎలా నడిచొచ్చారో ఏమో పాపం! మీకు అనవసరమైన శ్రమ కలిగించాను. క్షమించండి. మా బగ్గీ ఇవాళ Repairకి పంపించాను.

వ్యక్తి: ఫరవాలేదండి. నాకు చిన్నప్పటి నుంచి చెప్పులు అలవాటు లేవండి. ఎంత చీకట్లోనయినా ఉత్తి పాదాలతోనే నడిచెయ్యగలను.

అమ్మ. అలా కూర్చోండి. మావాడు పిలుస్తున్నట్టున్నాడు. (రఘుతో మెల్లగా) పాదాలు తిన్నగా మనలాగే ఉన్నాయి!--- ఏమిటో అగమ్యగోచరంగా ఉంది!

రఘు: ఊ! ఇంకా దగ్గరగా రండి. (చెవిలో) ఇప్పుడు మీకు అదోలాంటి వాసన కొట్టడం లేదూ?

అమ్మ: వాసనా?

రఘు: అదేనండి. కంపు... కుళ్ళిపోయిన శవం కంపు లాంటిది.

అమ్మ: నాకేం కొట్టడం లేదే--- జలుబుగా ఉందికదూ ముక్కు దిబ్బడ వేసింది. అయినా ఏమిటది.

రఘు: అబ్బే ఏమీ లేదు. మా అత్తగారు అదే నా షికంబో తల్లి పంపిన దయ్యం వచ్చినపుడు కూడా ఆ పరిసర ప్రాంతాల్లో ఇలాటి వాసనే కొట్టింది. శవం కుళ్ళిన కంపు.

అమ్మ: అయ్యబాబోయ్! వీడు దయ్యమేనంటారా. వచ్చాను. మరి పాదాలు

తిన్నగా ఉన్నాయి?

రఘు: శ్! మెల్లగా, గోలవెయ్యకండి. వీడు మీ friend వరహాలు గాడే. మీరు నాకు రాసిన ఉత్తరం పసిగట్టి నా పేరు పెట్టుకొని మిమ్మల్ని మోసం చేద్దామని వచ్చాడు. Poor-fellow ఇక్కడున్న వాడెవడో వాడికింకా సరిగ్గా తెలీదు. మీరు అనుమాన పడకుండా పాదాలు కూడా తిన్నగా పెట్టుకునే వచ్చాడు. వాడి భరతం పడ్తాను. మీరేమీ భయపడకండి... వీడికి పిలక ఉన్నట్టుంది కదూ?

అమ్మ: ఉంది.

రఘు: That's right. ధైర్యంగా ఉండండి. ఇప్పుడు నేను రంగంలోకి దూకడం మంచిది కాదు. అంతా upset అయిపోతుంది. వాడు తుర్రున ఉడాయించేయవచ్చు. వాడ్ని ఎలాగైనా భూస్థాపితం చేసి శాశ్వతంగా వాడి పీడ వదిలించు కోవాలి... ఆ పని కాస్తమనం తెలివిగా చెయ్యాలి. నేను మీ కొడుకునని చెప్పారు. కదూ. Poor fellow నమ్మేశాడు. నమ్మనీయండి. అదేకావాలి మనకి. మీరు ధైర్యంగా ఉండివాడికి ఏ మాత్రం అనుమానం కలగకుండా మాటల్లో పెట్టండి. నెమ్మదిగా మాటల సందర్భంలో వాడి దగ్గరగా వెళ్ళి వాడి పిలక టప్‌మని కోసేసి ఆ బ్రాందీ సీసాలో దించేసి గట్టిగా మూతపెట్టేసి నన్ను లేపండి. వాడితో Rock N Roll చేయిస్తాను... ఊ Quick. ధైర్యంగా ఉండండి... ఏ మాత్రం అనుమానం రానియ్య కూడదు సుమా!

అమ్మ: సరే. ఆంజనేయా నీదే భారం... మావాడు తలనొప్పిగా ఉందని కాస్త ఇదవుతున్నాడు.

వ్యక్తి: పడిశం పట్టింది కాబోలు. బయట ముసురుగా ఉందిగా. పాదుం పట్టు ఇవ్వమంటారేమిటి?

అమ్మ: అబ్బే! మా వాడికి అలాంటివి ఇష్టపడవండి.

వ్యక్తి: నిజం లెండి. పోనీలెద్దురూ. ఎందుకు ఆ లేనిపోని అలవాట్లు... మరి మనం సాహిత్య చర్చ మొదలెడ్దాం ఏమిటి? ప్రశాంతంగా ఉంది. దేని గురించి ఆరంభిద్దాం. మను చరిత్ర ఫస్టుగా ఉంటుంది. అసలు అల్లసాని పెద్దన్న...

అమ్మ: ఇప్పుడు ఎందుకులెండి తొందర. రేపు తీరిగ్గా మాట్లాడు కోవచ్చు. అందులోనూ మా వాడికి సుస్తీగా ఉంది.

వ్యక్తి: చిత్తం. తమ ఇష్టం. మీరెప్పుడంటే. అప్పుడే... అబ్బ నడుం పీకేస్తుంది. మరి నేను నడుంవాల్చనా.

అమ్మ: తప్పకుండాను. పడుకోండి (బాధగా) అమ్మా! ఆ--

వ్యక్తి: ఏమిటండీ?

అమ్మ: ఏమిలేదండి. ప్రొద్దున్న తోటలో నీళ్ళు పోస్తుంటే పాదంలో ముల్లు దిగబడిపోయింది. ఉండుండి కరుక్కు కరుక్కుమంటోంది.

వ్యక్తి: అమ్మమ్మ, పాదంలో ముల్లు అలా ఒదిలెయ్యకూడదండి. దాన్ని తీసెయ్యాలి. లేకపోతే ప్రొద్దుటికి చీము పట్టేస్తుంది.

అమ్మ: ఈ రాత్రి ఏమీ తీస్తాం లెండి. పొద్దున్నే చూసుకోవచ్చు. మీరు పడుకోండి.


వ్యక్తి: అబ్బెబ్బె! అలాకాదు... కొన్ని ముళ్ళు విషం కూడానట. గెడ్డం గీసుకొనే బ్లేడుంటే తెండి తీసేద్దాం.


అమ్మ: ఏమిటో మీ అభిమానం... తెస్తానుండండి. (డ్రాయర్ దగ్గరకి వెళ్ళి Blade తీసాడు).

రఘు: జాగ్రత్త. కటిక్కన పిలక కోసేసి బ్రాందీ సీసాలో దింపెయ్యండి.

అమ్మ: ఇదుగో... దయచేసి ఇలారండి నాకు సరిగ్గా కనిపించటం లేదు. ఈ వెలుతురులోకి రండి... ఇదిగో ఇక్కడే కరుక్కుమంటుంది.

వ్యక్తి: మీరు అలా కూర్చోండి... ఏదీ మీ పాదం ఇలా ఇవ్వండి. పరవా లేదండి. మీరు కవి పుంగవులు. ఇది నా అదృష్టం. బ్లేడు ఇలా ఇవ్వండి. పోన్లెండి మీ మటుకు మీరే తీసుకోండి. మరొకరు తీస్తే బాధగా ఉంటుంది... ఎక్కడ... ఏదీ...





అమ్మ: కాదు. ఆ ప్రక్కనే కరుక్కుమంటుంది.

వ్యక్తి: ఇక్కడా?

అమ్మ: అమ్మో అదేనండి. అక్కడే. జాగర్తగా చూడండి. నల్లగా కనిపిస్తోందా?

వ్యక్తి: ఉండండి. పాదాన్ని అలా కదపకండి. ఏదీ... ఇదా... కాస్త దగ్గరగా రండి.

అమ్మ: అబ్బా! అదే మీ పేరు రఘునాథరావు కదూ అన్నారు... రఘునాథ రావుగారూ (పిలక చక్‌మని కోసేశాడు). ఒకసారి ఇలా తిరగండి. ఇలా చూడండి.

వ్యక్తి: (నివ్వెర పోతూ) ఏమిటి? అయ్యో! ఇదేమిటి!!! నా పిలక కోసేశారేమిటి? ఇదేమిటండీ ఈ అన్యాయం. నా పిలక, నా పిలక.

అమ్మ: ఇదిగో నీ పిలకని ఈ బ్రాందీ సీసాలో దింపుతున్నాను. (మూత బిగిస్తూ) మూతి బిగించేశాను కూడా. కొద్ది సేపట్లో భూస్థాపితం చేసేస్తాను.

వ్యక్తి: అన్యాయం. నేను మీకు ఏమి అపకారం చేశాను. అనవసరంగా నా పిలకని...

అమ్మ: చప్! నోర్ముయ్. దగుల్బాజీ ముండాకొడకా. ఈ రోజుతో నీ ఆట కట్టురా. నీ పేరు రఘునాథరావా? కలం పేరు విలాసినా? ఒరేయ్ వరహాలు ఎవడి దగ్గరరా నీ ఆటలు? రూపు, పేరు మార్చుకొని వస్తే గుర్తు పట్టలేనను కుంటున్నావా? ఇహ ఆడరా. ఈ సీసాని ఇప్పుడే భూస్థాపితం చేయిస్తాను. పుట్టగతులు లేకండా అంతమౌంచి పోతావు.

వ్యక్తి: నన్ను భూస్థాపితం చేస్తారా? నేనేం చేశానని? సాహిత్యచర్చకని రప్పించి నా పిలక కోసేస్తారా? ఇది మీకు ధర్మమా?

అమ్మ: నువ్వు రఘునాథరావువా? నువ్వు వరహాలు దయ్యానివి కాదూ? రాత్రి ఎనిమిది గంటలకే వస్తానని ఎనిమిది దాటిన తర్వాత వస్తే పోల్చుకోలేననుకున్నావు కదూ. ఒరే దయ్యం, ఒరే వరహాలు దయ్యం నీ పని ఆఖరురా. నీకు వజ్రపుటుంగరం కావాలా? అబ్బా! అబ్బా! నన్ను హడలగొట్టించేవు కదరటా... ఇప్పుడు హడలకొట్టించరా. నీ పిలక నాదగ్గరుందిరా ఇప్పుడు... వరహాలూ నాకు దణ్ణం పెట్టు. ఊ... పెట్టవూ... (ఒక్కటి తగిలించి) పెట్టు గాడిద కొడకా.

వ్యక్తి: బాబోయ్ దణ్ణం.

అమ్మ: చీరేస్తాను. గాడిదకొడకా. ఏదీ సాష్టాంగ నమస్కారం చెయ్యి.

వ్యక్తి: ఊ! ఇదిగో ఇదేం ఖర్మరా భగవంతుడా.

అమ్మ: గుంజీలు తియ్యి.

వ్యక్తి: ఒకటి... రెండు... మూడు... మీకు దణ్ణం పెడతాను. నన్ను ఒదిలెయ్యండి. దయ్యాన్నని నా పిలక కోసేశారు. నేను దయ్యాన్ని కాదు బాబోయ్. నేను రఘునాథరావుని. నాపిలక పోతే పోయింది మళ్ళీ మొలుస్తుంది. నన్ను ఒదిలెయ్యండి బాబోయ్.

అమ్మ: అప్పుడే ఒదుల్తానా నిన్ను. మా రఘుతో చెప్పి నీతో Rock'N Roll చేయించను. భూస్థాపితం చేయించనూ. ఇంకా అబద్ధాలే. ఇంకా రఘునాథరావునే అంటున్నావా? బద్మాష్ (తన్నాడు). ఇలారా--- ఇక్కడికిరా. ...ఏదీ dance చెయ్యి.

వ్యక్తి: నాకు కథలు రాసుకోవడం తప్పించి dance చెయ్యడం రాదండీ.

అమ్మ: రాదూ! వస్తుందిరా... నేను చేయిస్తాను. (తన్నాడు) అదీ ఇప్పుడు Rock'N Roll చెయ్యి. ఒద్దు అది మా రఘు చేయిస్తాడులే. రఘూ! రఘూ! లేవయ్యా. తొందరగా రా. వీడి పిలకని సీసాలో దింపేసాను. వీడితో నా నేత్రానందంగా Rock'N Roll చేయించు... పోనీలేరా. అందాకా మధురానగరిలో చెయ్యరా.

వ్యక్తి: అయ్యో భగవంతుడా నన్ను చంపేస్తున్నాడో.

అమ్మ: ముయ్యిసోరు... ఒరేయ్ వరహాలు దయ్యం... మధురానగరిలో వెయ్యిరా (తన్నాడు).

వ్యక్తి: అమ్మో! చేస్తాను. మధురా నగరిలో చల్లలమ్మ బోతే... నా పిలక... ...ఒద్దు చేస్తాను... మధురానగరిలో

అమ్మ: ఆహా ఏమి నృత్యం. అద్భుతంగా వుందిరా. ఒరేయ్ వరహాలుగా నాకసి తీరిపోతోందిరా. ...ఆ ...ఆడుపహా-వ్వా, వహావ్వా. నిజంగా అపర రాధలా వున్నావురా. వ్వా వ్వా, వహావ్వా. నిజంగా అపర రాధలా వున్నావురా. మా రఘుని కూడా చూడనియ్యి--- చూడవయ్యా--- ఆ Rock'N Role కూడా ఇహ కానియ్యి. ఇంకా ముసుగు తన్ని పడుకున్నావేమిటి? ... లేవయ్యా. కంటెదురుగా అపర రాధ నృత్యం చేస్తూంటేనూ. ...ఇదేమిటి ఇంతలోనే నిద్రా, రఘు లేవయ్యా బాబూ. నువ్వు లేస్తావా దుప్పటి లాగెయ్య మన్నావా? (సర్‌మని ముసుగు దుప్పటి లాగేస్తాడు. పెద్దగా gong sound. అచ్యుతరామయ్యకి మూర్ఛ పడిపోయినంత పనవు తుంది. మంచం మీద రఘు లేడు. మంచం ఖాళీగా వుంది). అయ్య బాబోయ్. రఘేడీ? రఘూ! రఘూ! ఇదేమిటి మంచం ఖాళీగా వుంది? ఎక్కడికి పోయాడు? అన్ని కిటికీలు, తలుపులూ వేసే ఉన్నాయి. ...మాయగా వుందే. ...ఉన్నమనిషి ఉన్నట్టుగానే ముసుగు లోంచి మాయమయ్యాడు. ...మాయమైపోయాడు. ...ఆ... అయ్యో... అయ్యో... దయ్యం కాదుగదా... కొంప మునిగి పోయింది. వీడు దయ్యమే. మాయమై పోయాడు.

వ్యక్తి: మీ కొడుకన్నారు గదండీ.

అమ్మ: కొడుకు కాదు. దిబ్బకాదు.

అమ్మ: అయ్యో! అయ్యో! వాడేనండీ. ఇప్పుడు తెలిసింది. వాడే వరహాలు గాడు. వాడే వరహాలు దయ్యం. బాబోయ్ అయ్యో! దేవుడోయ్! నా వజ్రపుటుంగరం కూడా కొట్టేశాడు. రూపం మార్చుకున్నాడు. రఘునాథరావునని పేరు మార్చుకున్నాడు. నేను కానుకో లేక పోయాను. నమ్మించి మోసం చేశాడు. వజ్రపుటుంగరం లంకించు కున్నాడు. నా ఇంట్లో కోడి పులావు కూడా దొబ్బితిన్నాడు. ఎంత మాయ. ఒరేయ్ వరహాలూ! ఎంత మోసం చేశావ్.

వ్యక్తి: ఇదేమిటి ఈ ఇంట్లో ఉన్న మనుషులు ఉన్నట్టుగానే మాయమైపో తున్నారు. ----నా పిలక కోసేశారు. ఇదేమిటో దయ్యాల కొంపలా గుంది. నేనిక్కడ ఉండలేను బాబోయ్.

అమ్మ: బాబూ అసలైన రఘునాథరావు బాబూ. నీకాళ్ళు పట్టుకొంటాను. నన్ను ఒంటరిగా విడిచి వెళ్ళకు. ఆ గాడిద కొడుకు నీ పేరు పెట్టు కొని వచ్చి నన్ను మోసం చేశాడు... నాకు భయంగా వుంది. వెళ్ళకు ...ఒరేయ్ వరహాలూ మాయ చేసి మొత్తం మీద వజ్రపు టుంగరాన్ని లంకించుకున్నావు గదరా.

(దూరంగా ఎనిమిది గంటలు వినిపిస్తాయి).

అయ్యో! ఇపుడా ఎనిమిది గంటలయ్యింది. ఆఖరికి నా చేతుల్తోనే తప్పుడు Time పెట్టించి నా కళ్ళల్లోనే కారం కొట్టి వజ్రపు టు ంగరం సరిగ్గా టైముకి కొట్టేశావు గదరా? అయ్యో! నా వజ్రపుటు ంగరం... నా వజ్రపుటుంగరం... ఒరేయ్ వరహాలూ.

వ్యక్తి: ఎవడిసొద వాడిది. మధ్య నా పిలక పోయింది.

(గాలి, వాన, పిడుగులు రానురాను హెచ్చువుతుంటాయి)

*

1. ప్రప్రథమంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ నాటక విభాగం వారిచే 29-3-1970న ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి ప్రసారం చేయబడింది - నిర్వహణ: కీర్తిశేషులు మంత్రి శ్రీనివాసరావు.

2. ఆకాశవాణి విశాఖపట్నం కేంద్ర నుంచి మొట్టమొదటి నాటికగా 20-9-71న ప్రసారం అయింది. నిర్వహణ - రమేష్ చంద్రపాత్రో